AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 217 | ఆదివారం 7, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




# పదేళ్ళ మోడీ పాలనలో పేదలు మరింత పేదలు

- కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు మాఫీ
- రైతులకు మాత్రం మొండి చేయి చూపిన మోడీ
- స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరలు
- ప్రతి మహిళ ఖాతాలో లక్ష రూపాయల నగదు జమ
- నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు..ఉపాధి కల్పన
- తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపాం
- దేశంలోనూ ఐదు గ్యారెంటీల అమలుకు కట్టుబడి పనిచేస్తాం
- గత సిఎం కెసిఆర్ అధికార దుర్వినియోగంపై విమర్శలు
- మేడిన్ తెలంగాణ బ్రాండ్ రావాలని ఆకాంక్ష
- తుక్కుగూడ జనజాతర వేదికగా రాహుల్ హామీ



నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలోని పేదలు మరింత నిరుపేదలయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీ కేవలం కార్పొరేట్ వ్యక్తులకు మాత్రమే రుణమాఫీ చేశారు గానీ, రైతులకు రుణమాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలోని తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సభ సందర్భంగా న్యాయపత్రం పేరిట మేనిఫెస్టో విడుదల చేసిన రాహుల్ గాంధీ.. తాను మేనిఫెస్టో రిలీజ్ చేయడానికే వచ్చానని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఇక్కడే తమ గ్యారెంటీలను విడుదల చేశామని.. ప్రజల గొంతుని వినిపించేలా తాజా మేనిఫెస్టోని సిద్ధం చేశామని అన్నారు.

6లో



# రైతు సమస్యలపై బిఆర్ఎస్ సమరభేరి

- అన్నదాతలకు మద్దతుగా పోరుబాట
- కెసిఆర్ పిలుపుతో జిల్లాల్లో దీక్షలు
- సిరిసిల్లలో కెటిఆర్, సంగారెడ్డిలో హరీష్ దీక్ష

2లో

రైతుల కోసం బీఆర్ఎస్ పోరుబాటపట్టింది. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీన వైఖరిపై సమరభేరి మోగించింది. అన్నదాతలకు మద్దతుగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు దీక్షలు చేపట్టారు. సాగునీరు అందక, కరెంటు లేక లక్షలాది ఎకరాల్లో పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# బిఆర్ఎస్‌లో ఇక ఎవరూ మిగలరు

## ఆ పార్టీ ఖేల్ ఖతం అన్న ఉత్తమ్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో బిఆర్ఎస్ ఖేల్ ఖతం అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి షాకింగ్ న్యూస్ చెప్పారు. త్వరలో 25 మంది టీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని వెల్లడించారు. కేసీఆర్ అహంకరపూరిత వైఖరి వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. కరీంనగర్ పర్యటనలో కేసీఆర్ పిచ్చి పిచ్చిగా మాట్లాడారన్నారు. పదేళ్లలో ఇరిగేషన్ మీద లక్షల కోట్ల దోపిడీ చేశారన్నారు. తెల ంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెడితే 104 మంది ఎమ్మెల్యేల నుంచి 39కి పడిపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు తెలివి తక్కువ పొగరు ఎక్కువ అని ఉత్తమ్ ఎద్దేవా చేశారు. ఎక్కువ తక్కువ మాట్లాడితే ఎవ్వరూ పడరని ఉత్తమ్ పేర్కొన్నారు. 'ప్రపంచంలో నువ్వొక్కడివే మేధావివా?' అని కేసీఆర్‌ను నిలదీశారు. మేడిగడ్డ కుంగింది అన్నప్పుడు ఎడా పన్నావ్ అని ప్రశ్నించారు. 'మాకు అభివృద్ధి చేయడం తెలుసు.. నీకు కమిషన్లు తీసుకోవడం తెలుసు' అని ఉత్తమ్ విమర్శించారు. అయితే బీఆ ర్ఎస్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలుచుకుంది. ఇక ఈ 39 మందిలో ఒకరు మరణించగా.. మరికొందరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక ఇప్పుడు ఉత్తమ్ చెప్పినట్టుగా 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరితే ఇక కేసీఆర్ కుటుంబం మినహా దాదాపు కీలక నేతలెవరూ ఆ పార్టీలో లేనట్టేనని ఉత్తమ్ మాటలను బట్టి అర్థం అవుతోంది.



# 400 సీట్లతో మళ్లీ అధికారం మాదే

వివరాలు 2లో

కాంగ్రెస్ హామీలను విస్మరించింది
బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయం
బిజెపి ఆవిర్భావ దినోత్సవంలో కిషన్ రెడ్డి



వార్త 2లో

# ట్యాపింగ్ కేసులో ఇరికించాలని చూస్తున్నారు

పాలకుర్తి రైతు ధర్నాలో ఎర్రబెల్లి వ్యాఖ్యలు

# కేసీఆర్ ఎర్రటి ఎండల్లో.. రేవంత్‌రెడ్డి ఏమో ఐపీఎల్ మ్యాచుల్లో..!

రాజన్న సిరిసిల్ల జిల్లా,అక్షిత ప్రతినిధి :



మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపెట్టి గెలిచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం నాడు రైతు దీక్షకు బీఆర్ఎస్ పిలుపుచ్చింది. ఈ దీక్షలో కేటీఆర్ పాల్గొని మాట్లాడు తూ... రేవంత్ ప్రభుత్వం దున్నపోతుతో సమానమని ఎద్దేవా చేశారు. రైతులకు రూ.500 బోనస్ ఇవ్వమని అడిగితే ఎలక్షన్ కోడ్ ఉందని అంటున్నారన్నారు. చిత్త శుద్ధి ఉంటే ఎలక్షన్ కమిషన్‌కు లెటర్ రాయాలని.. తాము కూడా ఉత్తరం ఇస్తామని చెప్పారు. కాం గ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంలో రెండు పిల్లర్లు రిపేరు చేస్తే తెలంగా ణలో కరువు రానే రాదన్నారు. ప్రజలపై ప్రేముంటే ఎన్నికల్లో ఇచ్చినా హామీలను రేవంత్ రెడ్డి నెరవేర్చాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్న కేసీఆర్ ఎర్రటి ఎండలో ప్రజల్లో తిరిగితే.. రేవంత్ రెడ్డి ఐపీఎల్ మ్యాచులు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి గుంపు మేస్త్రి, ప్రధానమంత్రి తాపీ మేస్త్రి అని సెటైర్లు గుప్పించారు.

# సిబిఐకి అనుమతిపై కోర్టులో కవిత సవాల్

న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :

భారాస ఎమ్మెల్సీ కవిత దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. దిల్లీ మద్యం కేసులో సీబీఐ విచారణకు అనుమతివ్వడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ వేశారు. ఈ మేరకు కవిత తరఫు న్యాయవాది నితీష్ రాణా కోర్టులో మెన్షన్ చేశారు. ఆమెను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోరారు. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు సీబీఐ సమయం కోరింది. దీంతో ఈ నెల 10 వరకు సమయం ఇచ్చినట్లు కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈ నెల 10న చేపట్టనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. కస్టడీలో ఉన్న కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి శుక్రవారం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.





# కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీగణేష్

న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నారాయణ శ్రీ గణెశిష్ పేరును కాంగ్రెస్ హైకమాండ్ అధికారికంగా ప్రకటన చేసింది. ఈ మేరకు శనివారం ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కే.సీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. గణెశిష్ ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. కంటోన్మెంట్ అభ్యర్థిపై అనేక చర్చల అనంతరం చివరకు గణెశిష్ పేరునే కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపింది. సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే.

# 400 సీట్లతో మళ్లీ అధికారం మాదే

### కాంగ్రెస్ హామీలను విస్మరించింది

### బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయం

### బిజెపి ఆవిర్భావ దినోత్సవంలో కిషన్ రెడ్డి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లతో కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కార్యాలయంలో జెండా ఎగురవేసి మాట్లాడారు. రాష్ట్రంలో భారాస రోజురోజుకు కనుమరుగవుతోందన్నారు. హామీలను నెరవేర్చే స్థితిలో కాంగ్రెస్ లేదని విమర్శించారు. ఆ పార్టీ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని చెప్పారు. తెలంగాణలో పదికి పైగా ఎంపీ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపాతోనే అభివృద్ధి సాధ్యమని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ విశ్వ నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణకు రాహుల్ గాంధీ ఆరు గ్యారంటీలు ఇచ్చి వంద రోజుల్లో చేసి తీరతామన్నారు. వాటిని అమలు చేయకుండా ఆయన తెలంగాణకు ఎలా వస్తారు. హామీలు అమలు చేయలేదు కానీ... పెద్ద పెద్ద ప్రకటనలు, సభలు పెడుతున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని కేంద్రమంత్రి హామీలను నెరవేర్చే స్థితిలో ఆ పార్టీ లేదని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన గ్యారంటీలను గాలికి వదిలేసిందని విమర్శించారు. గ్యారంటీలను అమలు చేయకుండా రాహుల్ గాంధీ తెలంగాణకు ఏమొహం పెట్టుకుని వస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలను ఎక్కడ అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ హామీల అమలుపై లేదని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ రోజురోజుకు కనుమరుగవుతున్నదని చెప్పారు. తెలంగాణలో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాపింగ్ కేసులో ఇరికించాలని చూస్తున్నారు

### జైలుకు పంపినా కాంగ్రెస్‌లో చేరేది లేదు

### బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గ ఆమార్చే యోచన

### పాలకుర్తి రైతు ధర్నాలో ఎర్రబెల్లి వ్యాఖ్యలు

**పాలకుర్తి, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం తనపై కుట్రలు చేస్తుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను ఇరికించి జైలుకు పంపే ప్రయత్నం చేస్తున్నారు. పాలకుర్తి రైతు దీక్ష కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను జైలుకు పోతే పోతా.. కానీ పార్టీని మారే ప్రసక్తే లేదని ఎర్రబెల్లి తేల్చిచెప్పారు. జీవితాంతం బిఆర్ఎస్‌లోనే కొనసాగుతానని అన్నారు. హామీల అమలు అడిగితే కేసులతో భయపెడుతున్నారని మండిపడ్డారు గతంలో రైతుల కోసం మూడు సార్లు పోలీసులతో దెబ్బలు తిన్నాను. జైలుకు పోయాను అని ఆయన గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదు. పదవుల కోసం పార్టీలు మారిన వ్యక్తి.. నాలుగు సార్లు చిత్తుచిత్తుగా ఓడిన కడియం శ్రీహరి తనపై విమర్శలు చేయడం సరికాదన్నారు. తన 40 ఏండ్ల రాజకీయ అనుభవంతో చెబుతున్నా.. కడియం కావ్య చిత్తుచిత్తుగా ఓడబోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీని టీఆర్ఎస్‌గా మార్చే ఆలోచన చేస్తున్నామని ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. తాను ఎలాంటి తప్పు చేయలేదన్నారు. పాలకుర్తి మండల కేంద్రం రాజీవ్ చౌరస్తాలో ఎండిన పంటలకు మద్దతుగా రైతుల మహా ధర్నాలో ఎర్రబెల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌ను తిరిగి టీఆర్ఎస్‌గా మారుస్తామని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్‌పైనే పోటీ చేస్తానని ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి పేరును మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిగా మారుతుందని సంకేతాలు ఇచ్చారు. ఈ దిశగా బీఆర్ఎస్ అధినాయకత్వం కసరత్తు చేస్తోందంటూ కొంత కాలంగా ఊహాగానాలు వినవస్తున్నాయి. ఎర్రబెల్లి వ్యాఖ్యలతో అది నిజమేనని తేలింది. బీఆర్ఎస్గా పేరు మార్చాక తెలంగాణలో అధికారం కోల్పోవడం, రాష్ట్రంలో రోజురోజుకూ పార్టీ గ్రాఫ్ తగ్గుతున్న నేపథ్యంలో పేరు మార్పుపై అధిష్ఠానం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యమ పార్టీగా ప్రారంభమైన టీఆర్ఎస్‌ను.. బీఆర్ఎస్‌గా మార్చాలని ఎవరు చెప్పారు తెలంగాణ ఆత్మగా చెప్పుకొనే పార్టీ పేరును ఎవరినీ అడగకుండా ఎలా మార్చారు? పేరు మార్చడం వల్లే కొంతకాలంగా పార్టీ గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయానికి కారణం కూడా అదే' అంటూ ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే సమావేశాల్లో కింది స్థాయి కార్యకర్తల నుంచి ఓ మోస్తరు నాయకుల వరకు అధిష్ఠానాన్ని నిలదీస్తూ వస్తున్నారు. దీంతో జనానికి పార్టీ దూరం కావడానికి ఇదే ప్రధాన కారణమని భావించిన అధిష్ఠానం.. పేరు మార్పే శరణ్యమని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# మా ఫోన్లూ ట్యాప్ అయ్యాయి

### మంత్రి జూపల్లి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలోఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు తిరుగుతున్న సంగతి తెలిసిందే. తమ ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయంటూ ఇప్పటికే పలువురు రాజకీయ నాయకులు మొర పెట్టుకున్నారు. ఇప్పుడు తాజాగా ఈ వ్యవహారంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తన ఫోన్‌తో పాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు వెల్లడించారు. గతంలో నా ఫోన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు ట్యాప్ అయ్యాయి. నా ఫోన్ నుండి పొంగులేటికి ఫోన్ వెళ్లినట్లు, మాట్లాడినట్లు జరిగింది. దీనిపై గతంలో మేము ఫిర్యాదు చేశాము. మా దగ్గర ఉన్న ఆధారాలు దర్యాప్తు అధికారులకు ఇచ్చాము. ఫోన్‌లు ట్యాప్ చేశారు అనే దానికి ఇది ఉదాహరణ. ఈ అంశంలో ఎవరిని వదిలేది లేదని మంత్రి స్పష్టం చేశారు.



అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా జూపల్లి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం నాలుగు నెలలు అయిందని.. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నారన్నారు. కేసీఆర్ చవట, దద్దమ్మ కాకపోతే ధనిక రాష్ట్రాన్ని ఎలా లక్షల కోట్ల అప్పులు చేశారని ప్రశ్నించారు. 2014 నుంచి మొన్నటి వరకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. నాలుగు వేల పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఇవ్వబోతున్నామని వెల్లడించారు. తెలంగాణకు కేసీఆర్ చేసిన ద్రోహానికి వెయ్యి గజాల లోపల పాతి పెట్టాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టంపై మాట్లాడుతున్న కేసీఆర్ ఆనాడు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. గతంలో కాంగ్రెస్ పంట నష్టం ఇచ్చిందని..కరువు వచ్చిన రైతులను ఆదుకుందని గుర్తుచేశారు. 'గద్దలాగా వాలుతాం అన్న నీవూ నీ కుటుంభం ఇప్పటికే గద్దల్లాగా తినేశారు. గతంలో కుర్చీ వేసుకొని చేయిస్తా అని చాల హామీలు ఇచ్చావ్. మళ్లీ కొత్తగా అదే పాట పడుతున్నావ్. పదేళ్లు సీఎంగా పని చేసిన నువ్వు పాలమూరుకు ఏమి చేసావో చెప్పు . మిషన్ భగీరథలో వేల కోట్ల కుంభకోణం జరిగిందని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు.

# రైతు సమస్యలపై బిఆర్ఎస్ సమరభేరీ

### అన్నదాతలకు మద్దతుగా పోరుబాట

### కెసిఆర్ పిలుపుతో జిల్లాల్లో దీక్షలు

### సిరిసిల్లలో కెటిఆర్, సంగారెడ్డిలో హరీష్ దీక్ష

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రైతుల కోసం బీఆర్ఎస్ పోరుబాటపట్టింది. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీన వైఖరిపై సమరభేరి మోగించింది. అన్నదాతలకు మద్దతుగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు దీక్షలు చేపట్టారు. సాగునీరు అందక, కరెంటు లేక లక్షలాది ఎకరాల్లో పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పంట ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలని, వరి, మక్కలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని, రైతులకు వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలన్నారు. ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో జరిగిన దీక్షలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన రైతు దీక్షలో ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు. నర్సంపేట పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన దీక్షలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎంపీ మాలోతు కవిత, వర్ధన్నపేట దీక్షలో మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన దీక్షలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన దీక్షకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, రైతులు, బీఆర్ఎస్ నేతలు హాజరయ్యారు. నల్లగొండ, నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యేలు కృష్ణారెడ్డి, చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. జనగామ ఆర్టీసీ జరిగిన దీక్షలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువన్నారు. సాగునీరు అందక వేల ఎకరాల్లో పంట ఎండిపోయి రైతులు అరిగోస పడుతున్నారని చెప్పారు. హామీ ప్రకారం వరికి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. సాగునీరు అందక ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, అది ఇప్పటివరకు అమలు నోచుకోలేదని విమర్శించారు. నారాయణపేట మున్సిపల్ పార్క్ వద్ద జరిగిన దీక్షలో మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చా లన్నారు. జనగామ జిల్లా పాలకుర్తిలో జరిగిన దీక్షలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గద్వాల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దీక్షలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జనజాతరకు తరలిన పార్టీ శ్రేణులు

**వేములపల్లి, అక్షితప్రతినిధి:**

తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జన జాతర సభకుమండలంలోని ఆమనగల్లు గ్రామం నుంచినాయకులు కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే యువతకు న్యాయం జరిగిందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి కల్పించడం,జాబ్ క్యాలెండర్ ప్రకారం అన్ని ఖాళీలు భర్తీ,పేపర్ లీకుల నుండి విముక్తి పేపర్ లీకులను నిరోధించడానికి కఠినమైన విధానాలతో చట్టాల రూపకల్పన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని స్పష్టం చేశారు .మహాలక్ష్మి –ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ప్రతి ఏడాదరూ.1 లక్ష సాయంమహిళా శక్తి కి గౌరవమన్నారు.ఆశా, మధ్యాహ్న భోజనం , అంగన్వాడీ కార్యకర్తలకు అధిక వేతనం , కేంద్ర ప్రభుత్వ సహకారంరెట్టింపు,మహిళలకు చట్టపరమైన హక్కులు కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు.ప్రతి గ్రామంలో ఒక 'అధికార మైత్రి' నియామ కం'రైతులకు సరైన మద్దతు ధర స్వామినాథన్ కమీషన్ ఫార్ములా ఆధారంగా కనీస మద్దతు ధరకి చట్టబద్దత,రైతులకు రుణమాఫీ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడానికి శాశ్వత కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.,అందరికీ ఆరోగ్యభద్రత – ఉచిత చికిత్స, ఆసుపత్రి, డాక్టర్, మందులు, పరీక్షలు, శస్త్రచికిత్స తో సహా రూ.25 లక్షల హెల్త్ కవరేజ్,పట్టణ ఉపాధి హామీ పట్టణ ప్రాంతాలకు కూడా జాతీయ ఉపాధి హామీ పథకం లాంటి కొత్తచట్టం అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు .సామాజిక భద్రత – అసంఘటిత కార్మికులకు ప్రమాద భీమా, జీవిత భీమా, రిజర్వేషన్ హక్కు రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లపై 50శాతం పరిమితిని తొలగించి పూర్తి హక్కుల కల్పన,ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళికకు చట్టబద్దత–ఎస్సీ ఎస్టీ లకు జనాభా ప్రకారం సమన వాటాతో స్పెషల్ బడ్జెట్ కల్పించి తెలంగాణలో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అదే విధంగా జరుగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెరుగు జాని , మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు కోల సైదులు, పెరుమాళ్ళ జోజి,కొండ ఎంకన్న,మెరుగు అరుణ్ కుమార్, శ్రీను,విజయ్, చిన్న ప్రవీణ్,గంగయ్య,లోండ సతీష్, యాపెత్, సురేష్,తిమోతి, బంటు వెంకటేష్, మెరుగు ఎల్లయ్య, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితులు పాల్గొన్నారు .




# మండుటెండల్లో చల్లటి వార్త

### రెండ్రోజుల్లో అక్కడక్కడా వర్షాలు

### వాతావరణశాఖ వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

ఎండలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో రాగల రెండురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు కురుస్తాయని పేర్కొంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల్య, రాజన్న సిరిసిల్ల, కీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో రాత్రిళ్లు వేడిగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొంది. ఆదివారం ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో అక్కడక్కడ వేడి, తేమతో కూడిన పరిస్థితులుంటాయని చెప్పింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో రాత్రిపూట వేడిగా ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని వివరించింది.

# మేము ప్రతిష్టాత్మక రామమందిరం నిర్మించాం

### కాంగ్రెస్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించింది

### ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి కూడా రాలేదు

### అజ్మీర్ సభలో ప్రధాని మోడీ విమర్శలు

**జయపుర, అక్షిత ప్రతినిధి:**

నవ భారత నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని రాజస్థాన్ అజ్మీర్ ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అజ్మీర్ లో పర్యటించారు. ప్రధాని మోదీ రోడ్ షోకు భారీ సంఖ్యలో జనం రోడ్లపైకి వచ్చారు. ప్రధాని మోదీకి చేతులు ఊపుతూ అభివాదం చేశారు. రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు అయన. కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. దేశంలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన రామమందిర నిర్మాణాన్ని తాము నిర్మించామన్నారు. ఈ నిర్మాణంతో మీరందరూ ఆనందంగా ఉన్నారా లేదా అని ప్రజలను అడిగారు ప్రధాని మోదీ. కానీ కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. నిర్మాణం పక్కన పెడితే ప్రాణప్రతిష్ఠ రోజు హాజరుకాలేదన్నారు. ఈ రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ వల్ల మీ మనసుకు శాంతి చేకూరిందా లేదా అని అడిగారు. కానీ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు హాజరైతే వారిని దూరం పెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఇది శాంతి చూకూరుస్తుందా అని ప్రశ్నించారు. దేశంలో శ్రీరామ చంద్ర ప్రభువును అనాదిగా పూజిస్తూ వస్తున్నామని, ఎవరైనా ఇతరులు పలకరిస్తే కూడా రాం రాం అని వినయంగా సమాధానం ఇస్తామని చెప్పుకొచ్చారు. అలాంటిది కాంగ్రెస్ రామ మందిర నిర్మాణంలో భాగస్వామ్యం కాకపోవడంపై చురకలు అంటించారు. అలాగే కాంగ్రెస్ వల్ల అభివృద్ధి మొత్తం వెనుకకు వెళ్లిపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నడూ పేదల, అట్టడుగువర్గాల శ్రేయస్సు గురించి.. యువకుల గురించి ఆలోచించలేదన్నారు. 100 ఏళ్ల భారతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ఈ ప్రధాని పదవిని పౌరులు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానన్నారు.

# విద్యుత్ షాక్ తో లైన్మెన్ మృతి...

### జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వల్మిడి గ్రామంలో ఘటన...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా పాలకుర్తి మండలం వాల్మీడీ గ్రామంలో ఎల్ సి తీసుకొని ఎలక్ట్రిక్ స్తంభం ఎక్కిన లైన్మెన్ విద్యుత్ మరమ్మత్తు పనుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేత (ఎల్ సి తీసుకున్న లైన్ మెన్ )స్తంభం ఎక్కి మరమ్మత్తు పనులు చేస్తుండగా విద్యుత్ సరఫరా విడుదల...? విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన లైన్ మెన్... పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పార్లమెంటులో కాంగ్రెస్‌ను గెలిపించండి

### తుక్కుగూడ వేదికగా మంత్రి పొన్నం పిలుపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం తుక్కుగూడలో కాంగ్రెస్ నిర్వహించిన జనజాతర సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తోడు దొంగల్లా బిజెపి, బిఆర్ఎస్ లు తిరుగుతున్నాయని విమర్శించారు.
పదేళ్లు సిఎంగా పనిచేసిన కెసిఆర్.. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. కెసిఆర్ భాషను చూసి ప్రజలే తిరుగబడతారన్నారు. అసెంబ్లీకి రాని వ్యక్తి.. జిల్లాల బాట పట్టారని మండిపడ్డారు. లోక్ సభ ఎన్నికల్లో నియంతృత్వ



బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పొన్నం అన్నారు. రాష్ట్రంలో అన్ని ఎంపి స్థానాలను కాంగ్రెస్ గెలవాలన్నారు. ప్రజాప్రభుత్వాన్ని తెలంగాణ ఏర్పాటు చేశామని? ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో దేశంలో మార్పునకు శ్రీకారం చుట్టబోతోందని మంత్రి పొన్నం అన్నారు.

# వేసవి దృష్ట్యా ప్రణాళికాబద్ధంగా ప్రజలకు తాగునీరు అందించాలి...

## మంచి నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి... జిల్లా తాగునీటి ప్రత్యేక అధికారి, అగ్రికల్చర్ డైరెక్టర్ బి. గోపి...







**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం నాడు, జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో తాగునీటి ఎద్దడి నివారణపై జిల్లా తాగునీటి ప్రత్యేక అధికారి, అగ్రికల్చర్ డైరెక్టర్ బి. గోపి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా తాగునీటి ప్రత్యేక అధికారి బి. గోపి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఈ తాగునీటి సమస్యపై అత్యంత ప్రాధాన్యత వహిస్తోందన్నారు. జిల్లాలో వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు తాగునీరు అందించడంలో క్షేత్రస్థాయిలో అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ స్థానిక నీటి వనరుల ద్వారా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వివరించారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో వర్షాపాతం తక్కువగా నమోదైందని అన్నారు. భూగర్భ జలాల నీటి మట్టం 13.42 (2015-16) నుంచి ప్రస్తుతానికి 6.22 మీటర్లకు పడిపోయిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ తాగునీటి సరఫరాను ప్రణాళికాబద్ధంగా అందించాలని సూచించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేసుకొని తాగునీటి సమస్యలను గుర్తించి వెంటనే తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. హ్యాండ్ పుంపులు, బోర్ వెల్స్, తదితర తాగునీటి వనరులను సరైన విధంగా నిర్వహించాలన్నారు. అదే విధంగా జిల్లాలో ఎక్కడైనా తాగునీరుకు సంబంధించి ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, దాని ప్రకారం ప్రతి వారానికోసారి ఎంపిడిఓలు రెండు గ్రామ పంచాయతీలను, అలాగే ఎంపీవోలు రెండు గ్రామాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. అలాగే మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో సమీ క్షలు నిర్వహించాలన్నారు. ఎస్డిఎఫ్ కు సంబంధించి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్లు త్వరితగతిన మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జెడ్పీ సీఈఓ, ఇంఛార్జి డిపివో అనిల్ కుమార్, డీఏఓ వినోద్ కుమార్, డీఈఓ రాము, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, మిషన్ భగీరథ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**వరంగల్, అక్షిత బ్యూరో:**

శనివారం వరంగల్ జిల్లా గీసుగొండ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల మండల స్థాయి అవగాహన కార్యక్రమానికి హాజరై కమిటీ విధి విధానాలపై దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల లోని మల్లన్న జాతరకు భారీ సంఖ్యలో జనం తరలి రావాలి: జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవాల యము నల్లగండ్ల గ్రామములో ఆది వారం రోజు ఉదయం 6 గంటల నుండి ప్రారంభమయ్యే పూజా కార్యక్రమాలతో పాటు గొలుసు తెంపుట తదితర కార్యక్రమాలు వేద పండితుల మంత్రో చ్చారణాలమధ్య జరిగే భారీ జాతరకు అధిక సంఖ్య లో జనం తరలిరావాలని, ఈ జాతర కు పెద్ద ఎత్తున శేర్లింగంపల్లి నియోజ కవర్గంలోని ప్రజలు భారీ సంఖ్యలో రావాలని శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, 123 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్, హైదర్నగర్ డివిజన్లోని వివిధ అపార్ట్మెంట్లు కాలనీలు బస్తీలలో ఉండే స్థానిక ప్రజలు అభిమానులుశ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున బయలు దేరి రావా లని వారు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరు తీర్థ ప్రసా దములను స్వీకరించి, మధ్యాహ్నం భోజనం తాంబూలంస్వీకరించాలన్నారు. ప్రతి ఒక్క రూ జగదీశ్వర్ గౌడ్ అభిమానులు సత్యం గౌడ్ అభిమాను లు ఈ ప్రాంతం నుండి మరింత మంది అధికంగా వచ్చి మల్లన్న జాతరను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు - మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి నరసింహా

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాంపల్లి మండల అధ్యక్షు లు దాచేపల్లి నర్సింహా ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాచేపల్లి నర్సింహా మాట్లాడుతూ ఏప్రిల్ -6 1980లో ఏర్పడిన పార్టీ ఎందరో కార్యకర్తల నాయకుల బలిదానాల పునాదులపై నిర్మితమై ఏకాత్మ మానవతా వాదం అంత్యోదయ ఆలంబనగా క్రమశిక్షణ అంకుటిత దీక్ష అంకితభావానికి ప్రతిరూపమైదేశాభివృద్ధి యజ్ఞంలో నిరంతరా యంగా నిమగ్నమై దేశాన్ని పూర్వవైభవం తెచ్చి భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా ఏర్పడిన పార్టీ ఈరోజు ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు. మొదటి సారిగా కేవలం 2 ఎంపీ స్థానాల్లో విజయం సాధించిన పార్టీ నేడు 300 పైగా ఎంపీ స్థానాల్లో గెలిచి దేశంలో దాదాపు 19 రాష్ట్రంలో అధికారం సాదించుకొని దేశ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నదని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోగుల వెంకటరెడ్డి, చిరుమామిళ్ల గిరి, దుదిమెట్ల సత్యం, సింగారం గిరి, బీజేవైఎం అధ్యక్షులు నాంపల్లి సతీష్, వేలాద్రి,సాంభశివ, లక్ష్మయ్య,కోట మల్లేష్, లింగస్వామి, శ్రీధర్ రెడ్డి, శంకర్, శ్రీకాంత్, రాంబాబు పాల్గొన్నారు.

# బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కసిరెడ్డి సింధూరెడ్డి నియామకం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చందానగర్ కాంటెస్టెడ్ కార్పోరేటర్, యువమోర్చా రాష్ట్ర నాయకురాలు శ్రీమతి కసిరెడ్డి సింధూరెడ్డిని బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమించడం జరిగింది. బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ బిజెవైం పూర్తిస్థాయి కమిటీని ప్రకటిస్తూ ఈ నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కసిరెడ్డి సింధూరెడ్డి మాటాడుతూ%ూ% తనను రాష్ట్ర బిజెవైం ఉపాధ్యక్షురాలిగా నియమించి, పార్టీకి పనిచేసే అవకాశం కల్పించిన తెలంగాణా రాష్ట్ర రథసారథి గంగాపురం కిషన్ రెడ్డి కి, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

**సింధూరెడ్డి రాజకీయ ప్రస్థానం**

బిజెపి పార్టీ లో సుదీర్ఘ కాలంగా అంకిత భావంతో పార్టీకి సేవలందిస్తున్న కసిరెడ్డి భాస్కరరెడ్డి కోడలుగా రంగ ప్రవేశం చేసిన ఆమె పార్టీ లో చురుగ్గా పని చేస్తూ గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో చందానగర్ డివిజన్ బిజెపి అభ్యర్థిగా గట్టి పోటీ ఇచ్చిన కసిరెడ్డి సింధూరెడ్డి తదనంతరం పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటుండడమే కాక, గత శాసనసభ ఎన్నికల్లో చురుకుగా పని చేయడం, సోషల్ మీడి యా ద్వారా పార్టీ ప్రచారాన్ని విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్లారు. జాతీయపార్టీ పిలుపుమేరకు అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**







నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు శివారులోని నకిరేకల్ ఎస్సీ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న తరుణ్ జాతీయ స్థాయి చాంపియన్ షిప్ 42వ షూటింగ్ బాల్ క్రీడల్లో రాష్ట్ర ద్వితీయ స్థానంలో విజయం సాధించినందుకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. అలానే అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వివిధ క్రీడల్లో 67వ ఎంజిఎఫ్ లో 15 మంది, 14 మంది రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన సందర్భంగా వారిని కూడా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ మధుకర్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ పి. ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎం.మహేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లింగంపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి...

## సిపిఎం బచ్చన్నపేట మండలం ఇంఛార్జి సుంచు విజేందర్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామానికి గత సంవత్సర కాలం నుండి ఆర్టిసి బస్సు రాక గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సిపిఎం బచ్చన్నపేట మండల ఇంచార్జి సుంచు విజేందర్ అన్నారు. శనివారం రోజున సిపిఎం ఆధ్వర్యంలో జనగామ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ గారికి లింగంపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ సిపిఎం బృందం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ గతంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు లింగంపల్లి మీదుగా హైదరాబాద్ కు చేర్యాలకు వెళ్లేదని అట్టి బస్సు ప్రస్తుతం రావడం లేదన్నారు. జిల్లా కేంద్రానికి మండల కేంద్రానికి వెళ్లాలంటే చేర్యాల మీదుగా జనగాం జిల్లా కేంద్రానికి రావాల్సి వస్తుందన్నారు. మండల కేంద్రానికి రావాలన్నా చేర్యాలకు వెళ్లి బచ్చన్నపేటకు రావాల్సి వస్తుందన్నారు. ఏదైనా అత్యవసరం ఉంటే ప్రైవేట్ వాహనాల్లో వెళ్లాలంటే వందలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తుందన్నారు. ప్రైవేట్ వాహనాలలో వెళ్ళితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఉదయం నుండి రాత్రి వరకు స్కూల్ పిల్లల కోసం ఒక్క ట్రిప్పు మాత్రమే నడుస్తుందని స్కూల్ పిల్లలు కాలేజీ పిల్లలు కూడా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఇప్పటికైనా లింగంపల్లి నుండి బచ్చన్నపేట మీదుగా జనగామ జిల్లా కేంద్రానికి ఒక రోజుకు రెండు ట్రిప్పులు నడిచే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వెంకటవ్వ, అన్న బోయిన రాజు, తాడెం రాములు, పొన్నాల రాజవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ బహిరంగ సభకు తరలిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

హైదరాబాద్ తుక్కుగూడలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే భారీ బహిరంగ సభకు రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే ప్రియాంక గాంధీ పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయనున్న నేపథ్యంలో మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ బహిరంగ సభకు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు ఈ బహిరంగ సభకు వెళ్లే వాహనాలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.





# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శనివారం రోజు 44 వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ మసీద్ బండ బూత్ లో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి తదనంతరం బూత్ నాయకులతో కలిసి టిఫిన్ బైటక్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ జన్ సంఘ్ స్థాపించినప్పటి నుండి ఇప్పటి వరకు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ , వాజ్ పెయి నుండి నరేంద్ర మోడీ ల వరకు ప్రతి నాయకుడు ,ప్రతి కార్యకర్త దేశం కోసం ధర్మం కోసం నమ్మిన సిద్దాంతం కోసం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి దేశం ప్రథమం, పార్టీ ద్వితీయము తర్వాత వ్యక్తిగతం అని నమ్మి ఎలాంటి పదవులు, డబ్బుకి ఆశ పడకుండా పార్టీ సేవలో పునీతులవుతున్న తోటి నాయకులకు , కార్యకర్త మిత్రులకు బీజేపీ పార్టీ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, దేశం కోసం దేశ అభివృద్ధి కోసం నిస్వార్ధంగా అవినీతి రహితంగా పాలన చేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలియజేశారు, జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక రాష్ట్రంగా గుర్తించడానికి ఉద్దేశించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడం, జి.ఎస్.టి తీసుకురావడం , స్వచ్ఛ భారత్, ఆర్థిక నియంత్రణ , బ్యాంకులను కలపడం , స్కూల్స్ , కాలేజీలలో కామన్ యూనిఫామ్,గోవధ నిషేధం, అయోధ్య రామమందిర నిర్మాణం , కాశీ నగరం సుందరికరణ, విదేశీ మత మార్పిడిలపై నిషేధం, జన నియంత్రణ చట్టం, కోవిడ్ సమయంలో ప్రజలకు ఎంతో మేలు చేసే నిర్ణయాలు తీసుకోవటం జరిగింది అని అన్నారు, ప్రజలను చైతన్యవంతులను చేయడంలో భారతీయ జనతా పార్టీ చాలా వరకు విజయం సాధించిందని. ఇలా దేశంలో అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకుని రావడం జరిగిందని రాబోయే ఎన్నికల్లో ప్రతి బూత్ లో కార్యకర్తలు ,బూత్ అధ్యక్షులు, బూత్ నాయకులు కష్టపడి 370 పై చిలుకు ఓట్లు లక్ష్యంగా పనిచేసి గెలిపించాలని కోరారు,పతి బూత్ లో 370 వస్తే దేశంలో భారతీయ జనతా పార్టీ ప్రభంజనం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు కంటేస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్, బిజేవైయం రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ ,అరుణ్ , నాగరాజు , ఇందిరా ప్రియాంక , కోమలి, నాయక్, శశికాంత్ , జీవన్, ఆదిత్య ,రంజిత్ తదితరులు పాల్గొనడం జరిగింది.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

**సంపాదకీయం...**

# అయ్యో పింఛనుదార్లు!



రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు పింఛనుదార్లను తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం క్షంతవ్యం కాదు. పింఛను తీసుకుందామని పండు ముదుసలులు మండుటెండల్లో క్యూ లైన్లలో నిలబడి ఆ సొమ్ము పొందకుండానే రాష్ట్రంలో ఏడుగురు తనువు చాలించడం అత్యంత విచారకరం. ప్రతి నెలా ఒకటో తారీఖున లబ్ధిదార్ల ఇంటివద్దకే పింఛను సొమ్మును గడచిన నాలుగేళ్లకు పైగా గ్రామ/ వార్డు సచివాలయ వలంటీర్లు అందజేస్తూవున్నారు. ఎన్నికల కోడ్ అమలులో వున్నందున వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయరాదంటూ సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ రాష్ట్ర హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేయడంతో ఈ సమస్య ముందుకొచ్చింది. పింఛను వలంటీర్లు కాకుండా ప్రభుత్వోద్యోగులే అందజేయాలని ఎన్నికల కమిషన్ మార్చి 30న ఉత్తర్వులిచ్చింది. సచివాలయ ఉద్యోగులతోనే వికలాంగులు, అనారోగ్యంతో వున్నవారు, వీల్‌చైర్‌కు పరిమితమైనవారు వగైరాలకు ఇంటివద్దనే అందజేస్తామని మిగతా వారంతా సచివాలయాలకు వెళ్లి సొమ్ము తీసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. నాలుగేళ్లకు పైగా ఇంటివద్దనే పింఛను పొందుతున్న పేదలు మండుటెండలో సచివాలయాలవద్ద రోజుల తరబడి పడిగాపులు పడవలసిరావడం బాధాకరం.

ఆ రెండు పార్టీల ప్రయోజనాల కోసం మంట రాజేసి వికలాంగులు, వృద్ధులు మహిళలను సమిధలు గావించడం దారుణం. గ్రామాల్లో సచివాలయ, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు, పట్టణాల్లో మునిసిపల్ ఇంకా ఇతర శాఖల ఉద్యోగులు తగినంత సంఖ్యలో ఉన్నారు. వారికి బాధ్యతనిచ్చి వివిధ ప్రభుత్వ పథకాలు అమలు చేసే స్కీం వర్కర్ల సహాయం తీసుకుంటే లబ్ధిదార్ల ఇంటికి వెళ్లి పింఛన్లు ఒక్క రోజులోనే అందజేయవచ్చు. కానీ ప్రభుత్వం అలాగాకుండా కేవలం వికలాంగులు, రోగులకే ఇంటివద్ద పింఛనులనీ మిగతా వారంతా సచివాలయాలకు వెళ్లవలసిందేనని నిర్ణయించింది. దాంతో వృద్ధులు ఎండల్లో కష్టాలు పడడం, కొందరు ఆసుపత్రులపాలు కాగా ఏడుగురు మరణించారు. ఆయా సచివాలయాల పరిధిలో చెల్లించవలసిన సొమ్ము కూడా సంబంధిత ఉద్యోగుల ఖాతాలకు సకాలంలో జమ కాకపోవడం, అయినచోట కూడా అవసరమైనంత కాకుండా కొంత కొరవ పడడం మరిన్ని ఇబ్బందులకు కారణమైంది. మొత్తంగా చూస్తే హైకోర్టు ఉత్తర్వులిచ్చిన వెంటనే తగు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నది స్పష్టం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదార్ల ఇంటివద్దకు చేర్చడం గ్రామ/ వార్డు సచివాలయ వలంటీర్ల ప్రధాన బాధ్యత. పథకాలకయ్యే ఖర్చు, వలంటీర్ల పారితోషికం అంతా సర్కారు ఖజానాదే. ప్రభుత్వాన్ని ఏ పార్టీ నడిపినా వలంటీర్ వ్యవస్థ తటస్థంగా, పక్షపాత రహితంగా ఉండాలి. కాని ప్రభుత్వం ఆది నుండీ వారిని రాజకీయ అవసరాల కోసం వాడుకోవడం తగని పని. ప్రభుత్వంలో భాగమైన వలంటీర్ల వ్యవస్థను తటస్థంగా ఉంచేలా ఇప్పటికైనా తగు చర్యలు చేపట్టడం అవసరం. రెండు ప్రధాన పక్షాలూ వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తా మనే చెబుతున్నాయి కనుక భవిష్యత్తులో అది పటిష్టంగా అమలు కావాలంటే తటస్థ స్వభావం ఒక తప్పనిసరి లక్షణంగా ఉండాలి. రాష్ట్రంలో ప్రతి అంశాన్నీ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం అటు ఎన్‌డిఎ కూటమి, ఇటు వైఎస్ఆర్‌సిపిలకు నిత్యకృత్యంగా ఉంది. రాజకీయ పార్టీలు ప్రజల ప్రయోజనాలు రక్షించాలి తప్ప తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ విధంగా వాడుకోవడం తగని పని. ఇంకా ఇవ్వవలసిన లబ్ధిదార్లకు పింఛన్లు ఇంటివద్దనే అందజేసేందుకు తగు చర్యలు చేపట్టాలి. ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడనున్నందున అప్పటి వరకు ఎన్నికల కోడ్ అమలులో వుంటుంది కనుక వచ్చే రెండు నెలల పింఛన్లు అందరు లబ్ధిదార్లకు ఇంటివద్దనే అందజేసేందుకు ప్రభుత్వం ఇప్పుడే నిర్ణయించాలి. అందుకు ఎన్నికల కమిషన్‌తో సహా ఏయే సంస్థల అనుమతులు, సమ్మతులు అవసరమో వాటిని ఇప్పుడే పొందాలి. పేదలు మళ్లీ మళ్లీ బాధలనుభవించే పరిస్థితి రాకూడదు.

## త్వరలో యుపిఐతో నగదు డిపాజిట్



యుపిఐ సాంకేతికతను మరింత విస్తరించాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. తాజాగా నగదు డిపాజిట్లను సైతం యుపిఐ ద్వారా చేసే సదుపాయాన్ని త్వరలో తీసుకురానున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు. ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ మూడు రోజుల సమావేశాల అనంతరం శుక్రవారం దాస్ మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు క్యాష్ డిపాజిట్ మిషన్ (సిడిఎం)లో డెబిట్ కార్డు ద్వారా మాత్రమే నగదు డిపాజిట్ చేసే వెసులుబాటు ఉంది. త్వరలో యుపిఐని ఉపయోగించి కూడా సిడిఎంలో డబ్బును జమ చేసే వెసులుబాటును తీసుకొస్తున్నట్లు దాస్ తెలిపారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో డెబిట్ కార్డ్ సాయంతో ఎటిఎంల్లో నగదు ఉపసంహరించుకునే వీలుండేదని.. యుపిఐ రాకతో కార్డ్ లేకుండా నగదు పొందే సౌలభ్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. అలాగే యుపిఐతోనూ త్వరలో నగదు డిపాజిట్లు చేసుకోవచ్చన్నారు. వరుసగా ఏడో సారి కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించామన్నారు. రెపో రేటును 6.5 శాతంగానే కొనసాగించాలని ఆర్‌బిఐ భావించిందన్నారు.

## బైజూస్ రుణ నిబంధనల ఉల్లంఘన

**న్యూఢిల్లీ:**

పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో చిక్కుకున్న ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. రూ.350 కోట్లు (42 మిలియన్ డాలర్లు) విలువైన రుణ నిబంధనలను ఉల్లంఘించింది. తాజా వివాదంలో భారతీయ బిలియనీర్ డాక్టర్ రంజన్ పారు నేతృత్వంలోని ఎంఇఎంజి ఫ్యామిలీ ఆఫీస్‌కు బైజుస్ గ్రూప్ కంపెనీ అయిన ఆకాష్ ముందుగా అంగీకరించిన బదిలీ ద్వారా 42 మిలియన్ల రుణాలను తిరిగి చెల్లించలేదనే ఆరోపించింది. దీనిపై బైజుపై మధ్యవర్తిత్వ ప్రక్రియను మార్చిలో ప్రారంభించిందని సమాచారం. ఇప్పటికే అనేక సంస్థలకు సంబంధించిన రుణ చెల్లింపుల ఒత్తిడిని ఎదుర్కొంటున్న బైజూస్‌పై తాజా పరిమాణం మరింత ఒత్తిడిని పెంచనుంది.




# జీలో 15% ఉద్యోగులపై వేటు



**బెంగళూరు :**

పొదుపు చర్యల్లో భాగంగా జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ (జడ్ఇఇఎల్) వరుసగా ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఇటీవల బెంగళూరు టెక్ సెంటర్‌లో పని చేసే సిబ్బందిలో 50 శాతం మందిపై వేటుకు నిర్ణయం తీసుకోగా.. తాజాగా సంస్థలో పని చేసే మొత్తం ఉద్యోగుల్లో 15 శాతం మందిని ఇంటికి పంపించాలని నిర్ణయించింది. ఇదే విషయమై గురువారం ఆ కంపెనీ బిఎస్ఇ ఫైలింగ్‌లో తెలిపింది. సిబ్బంది తొలగింపు ప్రక్రియను జీ ఎండి, సిఇఒ పునీత్ గోయాంక బోర్డులో ప్రతిపాదించారు. ఈ ప్రక్రియ కసరత్తును ఆయన వివరించారు. సాధ్యమైనంత వరకు మానవ వనరుల తగ్గించుకుని పొదుపునపై దృష్టి సారించాలనే ఉద్దేశ్యంతో ఆ కంపెనీ ఉంది.

## ఆపిల్‌లోనూ 600 మంది ఇంటికి..

కాలిఫోర్నియా : ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్ భారీగా ఉద్యోగులపై వేటు వేసింది. స్మార్ట్‌కారు, డిస్‌ప్లే ప్రాజెక్టుల రద్దు చేస్తున్న నేపథ్యంలో 600 మంది ఉద్యోగులను తొలగించింది. స్మార్ట్ కారు, స్మార్ట్‌వాచ్ డిస్‌ప్లే ప్రాజెక్టులను పక్కన పెట్టడంతో ఉద్వాసనలకు పాల్పడింది.

# రూ.కోటి పైన ఇళ్లకే డిమాండ్

**40 శాతం అమ్మకాలు వాటివే**

**ప్రధాన నగరాల్లో తీరు**

**టాప్3లో హైదరాబాద్**

**నైట్‌ఫ్రాంక్ రిపోర్ట్**

హైదరాబాద్ : దేశంలో నివాస అమ్మకాల్లో కొత్త ట్రెండ్ మొదలయ్యింది. రూ.కోటి పైబడిన ఇళ్లకు అనుహ్యంగా డిమాండ్ పెరిగింది. ప్రస్తుత ఏడాది మార్చి 31తో ముగిసిన త్రైమాసికంలో దేశంలోని బెంగళూరు, ఎన్‌సిఆర్, హైదరాబాద్, ముంబయి, పూణె, చెన్నరు, అహ్మదాబాద్, కోల్‌కత్తా తదితర ఎనిమిది పలు ప్రధాన నగరాల్లోని అమ్మకాలు, కొనుగోళ్లను రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ నైట్‌ఫ్రాంక్ విశ్లేషణ చేసింది. గత మూడు నెలల్లో జరిగిన మొత్తం గృహాల అమ్మకాల్లో రూ.1 కోటి పైగా విలువ చేసినవే 40 శాతం వాటా కలిగి ఉన్నాయి. ఇందులో హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది. కోటి రూపాయలకు పైగా విలువ కలిగిన ఇళ్ల అమ్మకాల్లో ఢిల్లీ అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు దేశంలో రూ.50 లక్షల్లోపు నివాస అమ్మకాలు తగ్గాయి. మరోవైపు రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి మధ్య ధర కలిగిన ఇళ్ల అమ్మకాలు 5 శాతం తగ్గి 28,424 యూనిట్లుగా చోటు చేసుకున్నాయి. గతేడాది 38 శాతంగా ఉన్న వీటి అమ్మకాలు 33 శాతానికి తగ్గాయి.

రూ.కోటికి పైగా ధర కలిగిన ఇళ్ల అమ్మకాలు 2023 తొలి త్రైమాసికం (క్యూ1)లో 29 శాతం, క్యూ2లో 31 శాతం, క్యూ3లో 35 శాతం, క్యూ4లో 39 శాతం చొప్పున వాటాలు కలిగి ఉన్నాయని నైట్‌ఫ్రాంక్ తెలిపింది. 2024 మార్చి త్రైమాసికంలో దేశంలోని ఆయా ప్రధాన నగరాల్లో మొత్తంగా 9 శాతం వృద్ధితో 86,345 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. గతేడాది ఇదే కాలంలో 79,126 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. గడిచిన త్రైమాసికంలో రెండో సారి అత్యధిక అమ్మకాలు చోటు చేసుకున్నాయి. మొత్తం విక్రయాల్లో కోటికి పైగా ధర కలిగిన 34,895 నివాసాలు అమ్ముడయ్యాయని.. సంఖ్యాపరంగా గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 51 శాతం పెరిగాయని నైట్ ఫ్రాంక్ ఇండియా సిఎండి శిశిర్ బాలాజీ తెలిపారు. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన మార్చి త్రైమాసికంలో నివాసాలు, ఆఫీసు స్పేస్ అమ్మకాల్లో కీలక వృద్ధి చోటు చేసుకుందన్నారు. హైదరాబాద్ నివాస అమ్మకాలు 15 శాతం పెరిగి 9,550 యూనిట్లుగా నమోదయ్యాయి. 2023 ఇదే మార్చి త్రైమాసికంలో 8,300 యూనిట్ల విక్రయాలు జరిగాయి.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

**బిజినెస్..**

# ఎనిమిది శాతం వృద్ధి లెక్క మాది కాదు

## స్పష్టం చేసిన ఐఎంఎఫ్

## కృష్ణమూర్తి సుబ్రమణియన్‌కు షాక్

**వాషింగ్టన్ :**

భారత వృద్ధి అంచనాలను అమాంతం పెంచి మోడి ప్రభుత్వానికి స్వామి భక్తిని చాటాలని భావించిన ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణమూర్తి సుబ్రమణియన్‌కు సొంత సంస్థ భారీ షాక్ ఇచ్చింది. భారత్ 8 శాతం వృద్ధి సాధించనుందన్న కృష్ణమూర్తి వ్యాఖ్యలతో తమ ఎజెన్సీకి ఏమాత్రం సంబంధం లేదని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) స్పష్టం చేసింది. ఐఎంఎఫ్ వెలువరించిన అంచనాలకు భిన్నంగా భారత్ 8 శాతం వృద్ధి సాధిస్తుందన్న కృష్ణమూర్తి వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నలకు ఐఎంఎఫ్ అధికార ప్రతినిధి జూలీ కొజాక్ ఈమేరకు సమాధానం ఇచ్చారు. అవి ఆయన చేసిన సొంత వ్యాఖ్యలని అన్నారు. భారత వృద్ధి అంచనాలను మరికొన్ని వారాల్లో వెల్లడించనున్నామన్నారు. కృష్ణమూర్తి అంచనాలతో తమకు సంబంధం లేదన్నారు. గత 10 ఏళ్లుగా కేంద్రం అవలంబించిన విధానాలు రెట్టింపు చేసి, సంస్కరణలను వేగవంతం చేస్తే 2047 వరకు భారత్ సగటున ఏడాదికి 8 శాతం వృద్ధిని సాధించగలదని కృష్ణమూర్తి ఇటీవల ఢిల్లీలో పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది జనవరిలో భారత వృద్ధి 6.5 శాతంగా ఉండొచ్చని ఐఎంఎఫ్ అంచనా వేసింది. దీనికి భిన్నంగా కృష్ణమూర్తి వ్యాఖ్యానించడం గమనార్హం.



# తెలంగాణలో వ్యవసాయ సంక్షోభం

## కేసీఆర్ పాలనలో సాగుకు స్వర్ణయుగం

## రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగిన కృష్ణారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో వ్యవసాయ సంక్షోభం నెలకొనడం బాధాకరమని, కేసీఆర్ పాలనలో సాగుకు స్వర్ణయుగం కొనసాగిందని నల్లగొండ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే రైతులకు ఇలాంటి దుస్థితి రావడానికి సీఎం రేవంత్ రెడ్డి సర్కారే అని ఆయన నిప్పులు చెరిగారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు నిర్వహించిన రైతుదీక్షలో కంచర్ల కృష్ణారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఎర్రటి ఎండల్లో కేసీఆర్ రైతుల దగ్గరికి వెళ్లి భరోసా ఇచ్చారు. కేసీఆర్ బాటలో బీఆర్ఎస్ శ్రేణులు నేడు దీక్షలు చేస్తున్నారు. కాంగ్రెస్ హామీలు నమ్మి ప్రజలు మోసపోయారు. పాలిచ్చే బర్రెను పంపించి దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చిందని సీఎం, మంత్రులు చావుకబురు చెబుతున్నారు. పాలన తన చేతుల్లో లేదని సీఎం రేవంత్ అనడం సిగ్గు చేటు. రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే రైతులు ముందుకు రావాలి. పంటలకు బోనస్ ఇస్తామని ఈసీకి రేవంత్ లేఖ రాయాలి. మేం కూడా మద్దతిస్తాం.. మీ తీరుగా ఎక్కడా అడ్డుకోం. పంటలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలి అని ఆయన డిమాండ్ చేశారు.

**రైతు బంధు కోసం పెట్టిన డబ్బులు ఎక్కడ..?**

మంత్రులకు తెలివుందా.. లేదా..? వర్షాలు ఎక్కువ పడి పంటలు మునిగిపోయాయని మంత్రి శ్రీధర్ బాబు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పుడు వర్షాలు పడలేదని శ్రీధర్ బాబు అంటున్నారు. ఎన్నికల ముందు రైతుబంధు కోసం రూ. 7 వేల కోట్లు సిద్ధంగా పెట్టాం. రైతుబంధు ఇవ్వొద్దని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆపింది. రైతు బంధు కోసం పెట్టిన డబ్బులు ఏమయ్యాయో చెప్పాలి. తెలంగాణకు నీళ్లు రావాలంటే ఎత్తిపోతలే మార్గం. అందుకే.. కాళేశ్వరం ప్రాజెక్టులో అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి బ్యారేజీలు నిర్మించాం. భారీ మోటార్లు పెట్టి గోదావరి నీళ్లు ఎత్తిపోశాం. ఇవాళ కూడా గోదావరిలో 2 వేల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయ్. ఎర్రటి ఎండల్లో కూడా చెరువులు మత్తళ్లు దుంకినయ్. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. 300 పిల్లర్లు ఉన్న బ్యారేజీలో 2 పిల్లర్లు కుంగినయ్. కేసీఆర్‌ను బద్నాం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారు. యూట్యూబ్‌లో వచ్చే తప్పుడు వార్తలు చూసి ఆగం కావొద్దు. కేసీఆర్ వస్తున్నారని అన్నారం, సుందిళ్ల నీళ్లు వదిలారు. హరీశ్‌రావు హెచ్చరిస్తే కూడవెల్లి వాగుకు నీళ్లు ఇచ్చారు. ఇన్నాళ్లు నీళ్లు ఉన్నా కూడా ఇవ్వలేదని అర్థమైంది కదా..! అని కృష్ణా రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. డిసెంబర్ 9న రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని మోసం చేశారు. రుణమాఫీని సీరియస్‌గా తీసుకోవద్దని రేవంత్ అంటున్నారు. రైతుబంధు రూ. 15 వేలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసింది. వరికి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని ఇవ్వడం లేదు. రుణమాఫీ అయినోళ్లు, బోనస్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటు వేయండి. కాంగ్రెస్ మోసాలు ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి. కృష్ణానది ప్రాంతంలో కూడా కరువు పరిస్థితులు వచ్చాయి. సాగర్‌లో నీళ్లున్నా కూడా పంటలకు నీళ్లు ఇవ్వలేదు. మిషన్ భగీరథ అప్పగించినా నీళ్లిచ్చే తెలివి కాంగ్రెస్‌కు లేదు. వండిన అన్నం వడ్డించే తెలివి కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ ధ్వజమెత్తారు.ప్రతి కొనుగోలు కేంద్రానికి వెళ్లి రూ. 500 బోనస్‌పై నిలదీద్దాం. ఎలక్షన్ కోడ్ ఉందంటే అయిపోయినంక ఇస్తామని రేవంత్ మాటివ్వాలి. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను ప్రజలకు వివరించాలి. ప్రభుత్వాన్ని కూలగొడుతామని రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నాడు. రేవంత్ మొగోడైతే రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలి. రూ. 500 బోనస్ ఇవ్వాలి. ఆసరా పెన్షన్ రూ. 4 వేలు ఇవ్వాలి. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇవ్వాలని కృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీ ఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, జడ్పీటీసీ లలిత హాతీరాం నాయక్, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జున చారి, నాయకులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి,గడగొజు ఏడుకొండలు, చౌగాని బిక్షం, వీరకోటి రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్, కొండారపు బ్రదర్స్, ధీరావత్ రవి నాయక్, యాదగిరి, హరిబాబు, పాపారావు, మల్లయ్య,జానకిరెడ్డి,బాసాని గిరి, వడ్డేపల్లి శ్రీనివాస్, మధుసూదన్, నల్లగంతుల నాగభూషణం, రాజ్ కుమార్, ఫయాజ్, సాధినేని శ్రీనివాస్ రావు, కుర్ర శ్రీను,రమణ,రమేష్, లావూరి శ్రీను,రమేష్ టక్కు, పిన్న%శీ% యాదగిరి, కందుల నాగిరెడ్డి, సచిన్, సాయన్న, తీరాందాసు విష్ణు, కొట్ట ఆంజనేయులు,హట్టి, ఇంద్రారెడ్డి,నాగరాజు యాదవ్,సుధాకర్ రెడ్డి, బాల శ్రీనివాస్ నాయుడు, పిన్నబోయిన శ్రీనివాస యాదవ్, నాగరాజు అలగుబెల్లి, రవీందర్ నాయక్, రాములు గౌడ్, లింగయ్య, శేకర్ రావు,మేక రవి, మన్నెం శ్రీనివాస రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు పద్మ, రాఖీ పేరుమాళ్ళ, ఉమా, బచ్చలకూరి శ్రీనివాస్, నాగవేల్లి యాదగిరి, యల్లయ్య, కిషన్ నాయక్, బాలశంకర్, అయిల వెంకన్న, చిర్ర మల్లేష్,ప్రకాష్ నాయక్, నాగు నాయక్, దస్రు, భీమ్లు నాయక్, సైదా నాయక్, జక్క నాగేశ్వర రావు, గోవింద రెడ్డి, షోయబ్, జగదీష్ బాబు పులి, పుట్టల సందీప్, అశోక్, గురవయ్య, వినోద్, చొక్కా రావు, బొగబోయిన రాజు,హన్మా, దూడియా రమేష్, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ చెన్నకేశవస్వామి విగ్రహ పునఃప్రతిష్ట ఉత్సవాలు...

### పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా....



**జనగామ/ తరిగొప్పుల, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా తరిగొప్పుల మండలంలోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి విగ్రహ పునఃప్రతిష్ట ఉత్సవాల్లో భాగంగా శనివారం జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా ప్రత్యేక పూజల్లో పాల్గొనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు... అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజలంతా సుఖ సంతోషాలతో తులతూవుతూ ఉండాలని, తెలంగాణలో మంచిగా వర్షాలు పడాలని, పాడి పంటలు పండాలని, రైతులంతా చల్లంగా ఉండాలన్నారు.

# ఎన్నికల కోడ్ నడ్డు పెట్టుకొని రుణమాఫీ,500 బోనస్ లు ఎగ్గొట్టే ప్రయత్నం

### ప్రభుత్వం ఇస్తా అని ముందుకు వస్తే అనుకూలంగా ఎన్నికల సంఘానికి బి ఆర్ యస్ లేఖ రాస్తుంది

### అధికార పార్టీ తీరు పై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఫైర్



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

పాలన కంటే కుడా కుట్రలు కుతంత్రాలకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండిపడ్డారు.బి ఆర్ యస్ పార్టీ పిలుపు మేరకు సూర్యాపేటలో శనివారం ఉదయం జరిగిన రైతుదీక్ష లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ప్రసంగిస్తూకాళేశ్వరం పై చిల్లర ప్రేలాపనలు చేయడమే ఇందుకు అద్దం పడుతుందని ఆయన విరుచుకుపడ్డారు. పంట నష్టం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా ఏ ఒక్కరూ ఎందుకు పెదవి విప్పడం లేదని ఆయన నిలదీశారు. జరుగుతున్న ఘోర కలి ని చూసి ఆత్మస్థైర్యం దెబ్బ తిన్న రైతాంగాన్ని పరామర్శించేందుకే మండు టెండలను ఖాతరు చెయ్యకుండా బి ఆర్ యస్ అధినేత కేసీఆర్ పోలం బాట పెట్టారన్నారు.ఇవేమీ పట్టనిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా అధికార పార్టీ యంత్రాంగం మొత్తం క్రికెట్ మోజులో నిమగ్నమయ్యారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ద్రోహం తోటే తెలంగాణా లో పంటలు నాశనం అయ్యాయని ఆయన ఆరోపించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లానుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు మంత్రులు గజ దొంగల్లా దోపిడీకి పాల్పడుతు న్నారని ఆయన తీవ్ర స్థాయిలో ఆరోపించారు. కాంట్రాక్టర్లను, రైస్ మిల్లర్లను బెదిరించి మరీ వసూళ్లకు పాల్పదడమే ఇందుకు నిదర్శనమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ బాస్ ల చుట్టూ తిరగడమే సరి పోతుందన్నారు.ఇక్కడ వసూలు చేసిన దోపిడీ సొత్తును ఢిల్లీ పెద్దలకు కప్పం కట్టేందుకే రేవంత్ రెడ్డి ఢిల్లీకి. చక్కర్లు కొడుతున్నారన్నారు. ఎన్నికల హామిలో భాగంగ ఇచ్చిన ఋణమాఫీ, 500 బోనస్ లు ఏమయ్యా యని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ నడ్డు పెట్టుకొని రుణమాఫీ,500 బోనస్ లను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.రైతుల మీద రాష్ట్ర ప్రభుత్వానికి నిజమైన ప్రేమ ఉండి ఉంటే ఎన్నికల సంఘం అనుమతితో ఋణమాఫీ,500 బోనస్ లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఎన్నికల సంఘం అనుమతి కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సంఘానికి లేఖ రాసే టట్లు అయితే అందుకు మద్దతుగా బి ఆర్ యస్ పార్టీ లేఖ రాస్తుందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమల్ల అన్నపూర్ణమ్మ సూర్యాపేట జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ సూర్యాపేట నియోజకవర్గ జడ్పీటీసీలు. ఎంపీపీలు. జీడి బిక్షం నెమ్మది బిక్షం మరియు బి ఆర్ఎస్ పార్టీ మండల. అధ్యక్ష. కార్యదర్శులు మరియు సూర్యాపేట పట్టణ అధ్యక్షులు. కార్యద౯్శులు బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

### తక్షణమే రైతు రుణమాఫీ పంట నష్టపరిహారం అందించాలి

### పాలకుర్తి రైతు దీక్షలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రకటించిన విదంగా వరి పంటకు క్వింటాలు కు మద్దత్తు ధర కంటే ఐదు వందల రూపాయలు బోనస్ ప్రకటించి వెంటనే రైతులకు అంది ఇవ్వాలని పంట నష్ట పోయినరైతులకు ఎకరానికి ఇరవై ఐదు వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని మరియు రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు వెంటనే రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, రైతులు, పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన రైతు దీక్ష లో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రైతు దీక్ష లో పాల్గొన్న అనంతరం పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎల్ ఇ డి స్క్రీన్ మీద రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల వీడియోలు ప్రదర్శించి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం అన్ని మండలాల నుండి పార్టీ ముఖ్య నాయకులు, రైతులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాయపర్తి మండల కేంద్రంలో శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. రాయపర్తి మండల పార్లమెంట్ ఎన్నికల కన్వీనర్ నూనె అనిల్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన టిఫిన్ బైటెక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నూనె అనిల్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతి ఎక్కువ సభ్యత్వం కలిగిన పార్టీగా అవతరించి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విస్తరించి ప్రతి మారుమూల గ్రామానికి ఈరోజు భారతీయ జనతా పార్టీ విస్తరించిందని ఇంకా అభివృద్ధి చెందే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్ యువ మోర్చా జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్ యూవ మోర్చా మండల అధ్యక్షుడు గోరంట్ల ప్రభాకర్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గారే అశోక్ ఓ బి సి మోర్చా మండల అధ్యక్షుడు పెండ్యాల గణేష్ యువ మూర్చ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సుమన్ బూత్ అధ్యక్షులు బండారి దినేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రాడ్యుయేషన్ డే సంబరం



**నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి :**

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ప్రధానోపాధ్యాయులు సిస్టర్ అన్నమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ అనేది ప్రీస్కూలర్ జీవితంలో ఒక ప్రత్యేక మైలురాయని ఈ వేడుక వారి అభ్యాసాన్ని మెరుగుపరచుకోని వారి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిని అధిగమించటానికి ఒక గొప్ప అవకాశమని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. గ్రాడ్యుయేషన్ వేడుకతో ప్రీస్కూల్ ముగింపును జరుపుకోవడం అనేది విద్యార్థుల ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి, వారి విజయాలను గుర్తించడానికి రాబోయే సంవత్సరాల్లో పాఠ్యాంశాలను నేర్చుకునేలా వారిని ప్రోత్సహించడానికి ఇది ఒక అద్భుతమైన మార్గమని ఇది వారి జీవితానికి కొత్త కోణాలను జోడించే కొత్త ప్రారంభాన్ని సూచిస్తుందని ఈ వేడుకలో, ప్రకాశవంత మైన ఉల్లాసంగా ఉన్న విద్యార్థులు తమ చేతుల్లో డిగ్రీలు పట్టుకుని, ఎంతో ఆత్మవిశ్వాసంతో ఉన్నారని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలు, కోర్కెలను అర్థం చేసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సు సుపీరియర్ సిస్టర్ బాల టీజర్, పూర్వ ఉపాధ్యాయులు చిన్నమ్మ, సుందరి,నిర్మల, ఫాతిమా ఉపాధ్యాయులు ఫహీమున్నీసా, మల్లీశ్వరి, బాలామణి, శాంతి పాల్గొన్నారు.

## తుక్కుగూడకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**చేర్యాల,ఏప్రిల్ 6 అక్షిత ప్రతినిధి:**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తుక్కుగుడా లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం నిర్వహిస్తున్న జన జాతర బహిరంగ సభకు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు శనివారం చేర్యాల మద్దూరు కొమురవెల్లి దుల్మిట్ట మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నుండి గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రాల వద్దకు చేరుకొని,అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి, జన జాతర బహిరంగ సభకు వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తుక్కుగూడ లో సభ నిర్వహించిన తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. ఇప్పుడు కూడా ఈ సభ ద్వారా కేంద్రంలో కూడా అధికారంలోకి రాబోతుంది అన్ని అన్నారు. మొదటి సభలో ఇక్కడి నుండే 6 గ్యారంటీలో ప్రకటించారని, పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున మళ్లీ ఇప్పుడు, మరిన్ని గ్యారెంటెడ్ పథకాల మేనిఫెస్టో ప్రకటించబోతున్నారని, ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. తుక్కుగూడ కు వెళ్లిన వారిలో నాలుగు మండలాల అధ్యక్షులు కొమ్ము రవి, మేక మల్లేశం, మహాదేవుని శ్రీనివాస్, కోలా సాయిలు, చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు మరియు కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





# వివాదా స్పదంగా భూదాన్ ల్యాండ్ భూసర్వే నిర్వహణ..

సమీప ల్యాండ్ ఓనర్స్ కు సమాచారం.ఇవ్వకుండా హడావుడి సర్వే అంటూ రైతుల విమర్శలు..

భూదాన్ ల్యాండ్ లో భారీ షెడ్ల నిర్మాణాలు వీటి పై చర్యలు చేపట్టాలి.కౌన్సిలర్..





మేడ్చల్, అక్షిత బ్యూరో :



కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో దుండిగల్ తాండా1 సర్వే నెంబర్ 142,143,147, 150,151,152 తదితర సర్వే నెంబర్లలో శనివారం దుండిగల్ మండల రెవెన్యూ సర్వేయర్ నేతృత్వంలో అధికారులు సర్వే నిర్వహించారు.సమీప ల్యాండ్ ఓనర్స్ కు సమాచారం ఇవ్వకుండా హడావిడి సర్వే నిర్వహించడం ఏమిటని రైతులు విమర్శిస్తున్నారు.రెవెన్యూ అధికారుల సర్వేపై సర్వత్రా బాధితుల ఆరోపణ ఇటువంటి సర్వే నిర్వహించే వారం రోజుల వ్యవధి లో సమాచారం భూమి యజమానులకు, రైతులకు, ఇవ్వవలసి ఉండగా అధికారులు హడావిడిగా నిర్వహించడం పట్ల స్థానికులు బానోతు రవి,బానోతు షకీరా, తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు ల్యాండ్ సర్వేలో పోలీసులు జోక్యంతో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ సర్వే హడావిడిగా నిర్వహించడం ఎందుకని గతంలో స్థలంలో సిమెంటు పోల్స్ విరగొట్టిన విషయం పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఏమాత్రం పట్టించుకోని పోలీసులు ఈరోజు హడావిడిగా నిర్వహిస్తుండగా పోలీసులు రావడం ఏమిటని బాధితులు ప్రశ్నించారు, పోలీసులు కేవలం ఒక వైపే ఉషశ్రీ సంస్థకు పరోక్షంగా మద్దతు ఇవ్వడమేమిటని తెలిపారు ఈ హడావుడి సర్వేపై సర్వేయర్ అధికారిని వివరణ: కోరగా తాము ఎటువంటి వివాద స్థలం 148,150 సర్వేలలో ఎటువంటి సర్వే నిర్వహించలేదని బాధితులు తెలియజేస్తున్నాం రెవెన్యూ సర్వేర్ రూప.తెలిపారు.అనంతరం 27 వార్డు కౌన్సిలర్ శంకర్ చౌహాన్ నాయక్ మీడియాతో మాట్లాడుతూ...భూధాన్ ల్యాండ్ లో అక్రమ షెడ్ల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి మున్సిపాలిటీ ఆదాయానికి. గండి కొడుతూ అక్రమార్కుల జేబుల్లోకి లక్షల్లో వెళ్తున్నాయని అందులో పార్కింగ్ పేరుతో వసూళ్ళ దందా ఏమిటి అని విమర్శించారు. భూదాన్ ల్యాండ్ లో భారీ షెడ్ లో పై కలెక్టర్లకు ఫిర్యాదు చేస్తాం అన్నారు. కనీసం తండా టు లో రోడ్ మార్గం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఇక్కడ చూస్తే బోధన్ ల్యాండ్ లో ఎక్కడ చూసిన పుట్టగొడుగుల్లాగా షెడ్లు నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్నాయి.కానీ వీటిపై ఇంతవరకు చర్యలు చేపట్టలేదు ఇక నుండి చర్యలు చేపట్టే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని తెలిపారు..

# కెసిఆర్ చేసిన ద్రోహానికి బొందంపెట్టాల్సిందే

కాళేశ్వరం పేరుతో భారీ దోపిడికి పాల్పడ్డారు

మిషన్ భగీరథలో వేలకోట్ల కుంభకోణం

చేనేతకు చేసిన ద్రోమం అంతాఇంతాకాదు

మండిపడ్డ మంత్రులు ఉత్తమ్, జూపల్లి, పొన్నం

హైదరాబాద్,

తెలంగాణకు భారాస అధ్యక్షుడు కేసీఆర్ చేసిన ద్రోహానికి వెయ్యి గజాల లోతులో పాతిపెట్టాలని మంత్రులు జూపల్లి కృష్ణారావు,ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లు పిలుపునిచ్చారు. కరీంనగర్ పర్యటన సందర్భంగా ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు మండిపడ్డారు. గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలన వల్లే రాష్ట్రంలో కరవు వచ్చిందని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ కెసిఆర్ తెచ్చిన కరువు అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ పేరుతో రూ. వేల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. చేనేత కార్మికులకు తీవ్ర ద్రోహం చేసిందే కేసీఆర్ అని, మంత్రి పొన్నం ఆరోపించారు. రాష్ట్రంలో సంక్షోభ పరిస్థితులను సృష్టించిందే భారాస ప్రభుత్వమని అన్నారు. సిరిసిల్ల జిల్లా చేనేత కార్మికులను ఇంటికి భోజనానికి పిలిపించి చెప్పిన ఒక్క మాటైనా అమలు చేయలేదని విమర్శించారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ డిజైన్ మార్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. వరద కాల్వలు ఎండిపోవడానికి అప్పటి భారాస ప్రభుత్వమే కారణమని, నిపుణుల అభిప్రాయం మేరకే ప్రాజెక్టులపై ముందుకెళ్తామని అన్నారు. కృష్ణా జలాలను ఏపీ సీఎం జగన్ తీసుకుపోతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. ఆయన పాలనలోనే కృష్ణా జలాలను అక్రమంగా ఏపీకి తరలించారని ఆరోపించారు.



రూ.90 వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రాజెక్టు కట్టలేకపోయావు. కేసీఆర్ చేసిన దోపిడీకి వేరే దేశాల్లో ఉరిశిక్ష వేస్తారు. ఉన్న నీటిని రైతులకు ఏవిధంగా ఉపయోగించాలో వారం వారం సమీక్షిస్తున్నాం. వారి ఇబ్బందులను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాం అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. 26 మంది భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కేసీఆర్ పొగరు వల్లే భారాసకు అతి తక్కువ సీట్లు వచ్చాయని విమర్శించారు. ఆయన మాటలను ప్రజలు ఇంకా నమ్మే పరిస్థితి లేదన్నారు.

# పదేళ్ళ మోడీ పాలనలో పేదలు మరింత పేదలు

కార్పోరేట్ కంపెనీలకు లక్షలకోట్లు మాఫీ

రైతులకు మాత్రం మొండిచేయిచూపిన మోడీ

స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరలు

ప్రతి మహిళ ఖాతాలో లక్ష రూపాయల నగదు జమ

నిరుద్యోగులకు తోణ







ఉద్యోగావకాశాలు..ఉపాధి కల్పన

తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేసిచూపాం

దేశంలోనూ ఐదు గ్యారెంటీల అమలుకు కట్టుబడి పనిచేస్తాం

గత సిఎం కెసిఆర్ అధికార దుర్వినియోగంపై విమర్శలు

మేడిన్ తెలంగాణ బ్రాండ్ రావాలని అకాంక్ష

తుక్కుగూడ జనజాతర వేదికగా రాహుల్ హామీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలోని పేదలు మరింత నిరుపేదలయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీ కేవలం కార్పొరేట్ వ్యక్తులకు మాత్రమే రుణమాఫీ చేశారు గానీ, రైతులకు రుణమాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలోని తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సభ సందర్భంగా న్యాయపత్రం పేరిట మేనిఫెస్టో విడుదల చేసిన రాహుల్ గాంధీ.. తాను మేనిఫెస్టో రిలీజ్ చేయడానికే వచ్చానని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఇక్కడే తమ గ్యారెంటీలను విడుదల చేశామని.. ప్రజల గొంతుని వినిపించేలా తాజా మేనిఫెస్టోని సిద్ధం చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తెలంగాణలో 30వేల ఉద్యోగాలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని.. మరికొన్ని ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేయబోతు న్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశ ప్రజల మనసులోని మాటలే తమ మేనిఫెస్టోలో ఉన్నాయని.. తామిస్తున్న ఐదు గ్యారెంటీలు తమ మేనిఫెస్టోకి ఆత్మలాంటివని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని.. వారికి ప్రత్యేక్ష శిక్షణ ఇస్తామని.. అన్ని రంగాల్లోని నిరుద్యోగులకు సంవత్సరానికి రూ.1 లక్ష చొప్పున స్టైఫండ్‌తో ట్రైనింగ్ ఇప్పిస్తామని మాటిచ్చారు. ఉద్యోగాలు చేసే మహిళలు.. ఆఫీసులో, ఇంట్లో కలిపి రెండు ఉద్యోగాలు చేస్తున్నారని ప్రశంసించారు. సంవత్సరానికి ప్రతి పేద మహిళకు రూ.1 లక్ష ఇస్తామని, ఆ డబ్బులను నేరుగా బ్యాంకుల్లో వేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో తరహాలోనే దేశంలోనూ కులగణన చేస్తామని, కులగణన చేస్తే అన్ని విషయాలు బయటపడతాయని వెల్లడించారు. దేశంలో ప్రతిరోజూ 30 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ సిఫార్సుల మేరకు.. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పిస్తామని మాటిచ్చారు. అలాగే.. జాతీయ ఉపాధి హామీ పథకం కింద కార్మికులకు కనీసం వేతనం రోజుకి రూ.400 అందిస్తామని చెప్పారు. భారత్‌లోనే ప్రముఖ కంపెనీ ఓనర్లలో ఒక్కరు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లేరని.. అన్ని రంగాల్లో వారి భాగస్వామ్యం ఉండాల్సినంత లేదని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థలో కూడా సర్వే చేసి.. భారత్‌లోని ధనం ఎవరి దగ్గర ఉందో బయటపెడతామని అన్నారు. ప్రజల హక్కులను ప్రజలకు తప్పకుండా అందించి తీరుతామని రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు. తెలంగాణతో తనకున్నది రాజకీయ సంబంధం కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కుటుంబ సంబంధం అన్నారు. తెలంగాణ ప్రజలు విద్వేషాల బజార్లో ప్రేమ దుకాణాలను తెరిచారు. జీవితాంతం మీకు అందుబాటులో ఉంటానని మాట ఇస్తున్నా. రాష్ట్రం నుంచి చిన్న పిల్లోడు నన్ను పిలిచినా ఇక్కడికి వస్తాను. తెలంగాణ కొత్త రాష్ట్రం. కాంగ్రెస్ పాలనలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. మేడ్ ఇన్ చైనా కంటే.. మేడ్ ఇన్ తెలంగాణ అనే వ్యవస్థగా మారాలి' అని రాహుల్ అన్నారు. తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేసినట్లుగానే.. జాతీయస్థాయిలోనూ కచ్చితంగా అమలుచేసి తీరుతామని రాహుల్ గాంధీ అన్నారు. కొన్ని నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికల సమయంలో తుక్కుగూడలోనే గ్యారంటీ కార్డు విడుదల చేశాను. రూ.500 సిలిండర్, గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు, గృహలక్ష్మి, గ్యారంటీలు ఇచ్చాం. వాటిని అమలు చేస్తున్నాం. ఈ సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసు. ఇప్పటికే 25 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేశాం. మరో 50 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం. ప్రజల హృదయాల నుంచి పుట్టిందే మా గ్యారంటీల పత్రం. జాతీయ మేనిఫెస్టోలో 5 గ్యారంటీలు ఉన్నాయి. విద్యావంతులైన యువకులకు సంవత్సరం శిక్షణతోపాటు నెలకు రూ.8,500 ఇస్తాం. మహిళా న్యాయం ద్వారా మహిళలకు ఏటా రూ.లక్ష ఇస్తాం. వాటిని నేరుగా బ్యాంకులోనే జమ చేస్తాం. ఇది ఓ విప్లవాత్మక పథకం. ఇకపై దేశంలో ఏ కుటుంబానికి ఏటా రూ.లక్ష ఆదాయం కంటే తక్కువ ఉండదని అన్నారు. మోదీ ప్రభుత్వం ధనవంతులకే రూ.16 లక్షల కోట్లు రుణమాఫీ చేసింది. రైతుకు ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదు. స్వామినాథన్ సిఫార్సులను అనుసరించి పంటలకు మద్దతు ధర ఇస్తాం. జాతీయస్థాయిలో కనీస వేతనం రూ.400కి పెంచుతాం. ఉపాధి హామీ కూలీలకు వేతనం పెంచుతాం. దేశంలో 50శాతం జనాభా బీసీలుండగా... 8శాతం ఎస్టీలు, 15శాతం మంది మైనార్టీలు ఉన్నారు. మొత్తంగా 90శాతం పేదలే ఉన్నారు. దేశంలో ఏ సంస్థలో చూసినా ఈ 90శాతం మంది కనిపించరు. దేశంలోని 90 మంది ఐఏఎస్ అధికారులు ఉంటే ముగ్గురే బీసీలు. జనాభాలో ఓబీసీలు 50శాతం.. ఐఏఎస్‌ల్లో ఓబీసీల వాటా 3 శాతం మాత్రమే అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ అన్నివర్గాలకు న్యాయం చేస్తుందని, ఇదే పార్టీ అభిమతమని చెప్పారు. మోదీ వద్ద ధనం, సీబీఐ, ఈడీ ఉంటే.. కాంగ్రెస్ వద్ద ప్రేమ, స్వచ్ఛత ఉన్నాయన్నారు. గత సీఎం కెసిఆర్ ఎలా పనిచేశారో మీ అందరికీ తెలుసు. వేల ఫోన్లు ట్యాప్ చేయించారు. రెవెన్యూ, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను దుర్వినియోగం చేశారు. ట్యాపింగ్ ఆధారాలు దొరక్కుండా నదుల్లో పడేశారు. బెదిరించి, భయపెట్టి బలవంతపు వసూళ్లకు పాల్పడ్డారు. ఇక్కడ మాజీ సీఎం చేసిందే.. కేంద్రంలో మోదీ చేస్తున్నారు. మోదీ వచ్చే ముందు ఈడీ వస్తుంది. దేశంలోనే భాజపా అతిపెద్ద వాషింగ్ మెషీన్‌గా మారింది. దేశంలోని అవినీతిపరులంతా మోదీ ముందే నిల్చొన్నారు. ఎన్నికల సంఘంలోనూ మోదీ మనుషులున్నారు. ఎలక్టోరల్ బాండ్ల జాబితా చూస్తే ఏం జరిగిందో మీకే అర్థమవుతోందని అన్నారు. ఈ సభకు భారీగా జనం హాజరయ్యారు. తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ జనజాతర సభ నిర్వహించింది. కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, ఉత్తమ్, శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం, సీనియర్ నేతలు విహెచ్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

# సినిమా
CINEMA



# 'భవనం'లో ఏం జరిగింది?

సప్తగిరి, ధనరాజ్, షకలక శంకర్, అజయ్, మాళవిక సతీషన్, స్నేహా ఉల్లాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'భవనం'. బాలా చారి కూరెళ్ల దర్శకుడు. ఆర్.బి.చౌదరి, వాకాడ అంజన్ కుమార్, వీరేంద్ర సీర్వి నిర్మాతలు. శుక్రవారం ఫస్ట్‌లుక్, టీజర్‌ను విడుదల చేశారు. 'ది హాంటెడ్ హౌస్' అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందుతున్న ఈ సినిమా టీజర్ ఆద్యంతం సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో ఆకట్టుకుంది.

## అమెరికా నేపథ్య ప్రేమకథ

యువ హీరో అశోక్ గల్లా ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ఓ చిత్రాన్ని చేయబోతున్నారు. శుక్రవారం ఆయన జన్మదినం సందర్భంగా ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. అమెరికాలోని స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ ఫొటోతో ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. 'అమెరికా నేపథ్యంలో జరిగే అందమైన ప్రేమకథా చిత్రమిది. ఆద్యంతం వినోద ప్రధానంగా మెప్పిస్తుంది. నవీన యువతరం తాలూకు ఆలోచనలు, ఆకాంక్షలకు దర్పణంలా ఉంటుంది. యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఆకట్టుకుంటుంది' అని చిత్ర బృందం పేర్కొంది. ఈ సినిమాలో గౌరీప్రియ కథానాయికగా నటించనుంది. ఉద్భవ్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.







## అర్ధరాత్రి ఐస్‌క్రీం తింటూ హల్‌చల్

సెలబ్రిటీలను చూసినప్పుడు.. 'వీళ్లకేం.. అద్భుతమైన జీవితం' అనుకుంటాం. కానీ వాళ్ల బాధలు వాళ్లకుంటాయి. ఓ విధంగా ప్రశాంతత, స్వేచ్ఛ లేని జీవితం వాళ్లది. అందుకే అప్పుడప్పుడు సామాన్యులుగా బతకడానికి ప్రయత్నిస్తుంటారు.

## శ్రీవల్లి

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్‌ని ఐకాన్‌స్టార్‌గా మార్చేసిన సినిమా 'పుష్ప'. అంతేకాదు, దర్శకుడిగా సుకుమార్‌కి పాన్ ఇండియా డైరెక్టర్ హోదాను కట్టబెట్టిన సినిమా కూడా 'పుష్ప'నే. ఇక రష్మిక అయితే.. ఈ సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయింది. ఆ సినిమాలో శ్రీవల్లిగా ఆమె చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. ఓ విధంగా 'పుష్ప' వల్ల కొందరి జీవితాలు సమూలంగా మారిపోయాయనే చెప్పాలి. దాంతో ఇప్పుడు 'పుష్ప-2' 'ది రూల్' కోసం దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మైత్రీమూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఏర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణదశలో ఉంది. ఆగస్ట్ 15న విడుదల చేయనున్నట్టు నిర్మాతలు ప్రకటించారు కూడా. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్‌ను మేకర్స్ మొదలుపెట్టారు. ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందనే వచ్చింది. రష్మిక మందన్న పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం శ్రీవల్లి న్యూ లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు.





## చీరలో అదా శర్మ

# ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఐజీపీ ఏవి రంగనాథ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



భూకబ్జా గ్యాంగ్ లను ఉపేక్షించవద్దని మల్టీజోన్ -1 ఐజిపి ఏవి రంగనాథ్ అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా శనివారం జిల్లాకు చేరుకున్న ఐజిపి రంగనాథ్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలసి ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. సమస్య పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్ లో ఇటీవల ఫిర్యాదు చేసిన బాధిత ఫిర్యాదుదారులతో ఐజిపి నేరుగా ఫోన్లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు స్పందించిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ అక్రమ దందాలతో బాధితులను బెదిరించి దౌర్జన్యాలు దాడులు చేసేవారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. క్రిమినల్ చర్యలు వున్నప్పటికి సివిల్ కేసులని వదిలేస్తే కబ్జాలు దాడులు దౌర్జన్యాలు పెరిగే ఆవకాశం వుంటుందనే విషయాన్ని పోలీస్ అధికారులు గ్రహించి అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుందన్నారు. సామన్యులకు న్యాయం జరిగినప్పుడే సమస్యలున్న ప్రజలు సైతం నిర్భయంగా ఫిర్యాదులు చేస్తారని పేర్కొన్నారు. ప్రధానంగా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలన్నారు. ఏఎస్పీలు అవినాష్ కుమార్ మౌనిక టౌన్ ఏసీపీ రమణమూర్తి పాల్గొన్నారు.

## నిందితుడిని కోర్టులో హాజరు పరిచిన పోలీసులు....

సర్వే రవీందర్ ను రిమాండ్కు పంపిన మెజిస్ట్రేట్....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశవపూర్ గ్రామానికి చెందిన రైతు కొమ్మాట రఘుపతి ఆత్మహత్య చేసుకున్న మండల ప్రజలకు తెలిసిన విషయం. కేసులో బచ్చన్నపేట మండల సర్వేయర్ కుక్క రవీందర్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ అతనికి రిమాండ్ విధించడం జరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన సీనియర్ అసిస్టెంట్ కొలిపాక సుమన్ పరారీలో ఉన్నాడు. అతని కోసం పోలీసుల గాలింపు కొనసాగుతుందని, అతన్ని త్వరలోనే పట్టుకొని, కోర్టులో హాజరప్రస్తావని... బచ్చన్నపేట ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు...

## శ్రీ రామ్ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ప్రెసిడెంట్ గా కె.శివ కుమార్...





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కొండాపూర్ డివిజన్ పరిధిలో నీ శ్రీరామ్ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ను మాజీ అధ్యక్షులు , ప్రస్తుత గౌరవ అధ్యక్షులు చాంద్ పాషా అధ్వర్యంలో నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షులు గా కె. శివకుమార్, ఉపాధ్యక్షులు గా విజయకుమార్ రెడ్డి, వెంకటేశ్వర రావు, కోశాధికారి గా చంద్ర మౌళి, ప్రధాన కార్యదర్శి గా టి. వెంకట రమణ, కార్య నిర్వహణ అధ్యక్షులుగా మేడిశెట్టి రాము జాయింట్ సెక్రటరీ గా నర్సింహరెడ్డి , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా నారాయణమ్మ, వసంత. మనోజ్, గురుమూర్తి, మహేందర్ సింగ్, ధనుంజయ, పుల్లయ్య, భాస్కర్ రావు, రాజ గోపాల్, పి, పుల్లయ్య, సలహా దారులుగా ఆకుల సోమయ్య, కే.ఏ పాత్రుడు, షేక్ కాసిన్ని పేర, పగిడి వెంకటేశ్వర్లు, సాంబ శివరావు, బంగారెడ్డి లని కాలనీ వాసులు ఎన్నుకుని శనివారము సాయంత్రం రోజున శ్రీ రామ్ నగర్ కాలనీ లో వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవి ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు సి. ఎచ్. వెంకట్ రెడ్డి ల తో పాటు కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**

మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో ప్రధానోపాధ్యాయురాలు అఖిల బేగం ఆధ్వర్యంలో స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు దర్శనం శ్రావ్య, కొండేటి ధరణి, యశస్వి, విద్యచరణ్,శివ ప్రసాద్,రామ్ చరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీరప్ప ఆలయానికి డాక్టర్ సంతోష్ కుమార్ విరాళం

చేర్యాల,ఏప్రిల్ 6 అక్షిత ప్రతినిధి: సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో నూతనంగా నిర్మించబడినటువంటి బీరప్ప దేవాలయానికి డాక్టర్ సంతోష్ కుమార్ అక్షర హాస్పిటల్ చేర్యాల వారు విగ్రహ దాతగా 1,50,000/- రూపాయల చెక్కును, ఆకునూరు గ్రామ గొల్ల కురుమ యాదవ సంఘం నాయకులకు చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీరప్ప ఆలయం వద్ద డాక్టర్ సంతోష్ కుమార్ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, గొల్ల కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ ను ఘనంగా సన్మానించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర హాస్పిటల్ సూపరిండెంట్ సంతోష్ కుమార్ రెడ్డి మరియు గొల్ల కురుమ యాదవ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలాలకు పరిరక్షణకు చర్యలు-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, నిఘాతో పరిరక్షణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల గుర్తింపు చేసి, అట్టి వాటిపై భూ రక్షణా బృందాలు తీసుకున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఖాళీ స్థలాల్లో క్రమబద్ధీకరణ జీవో 59 లో చేసుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురయిన చోట వెంటనే స్థలాలు స్వాధీనం చేసుకొని, ఫెన్సింగ్ సిసి కెమెరాల ఏర్పాటుచేసి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బృందాలు క్షేత్ర పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. బృందాలు క్రియాశీలకంగా పనిచేయాలని ప్రతి ప్రభుత్వ స్థలం పరిరక్షణ చేయాలని అన్నారు. సర్వే నెంబర్ 37 లో స్వాతంత్ర్య సమరయోధులు ఎక్స్ సర్వీస్ మెన్ లకు కేటాయించిన 439 ప్లాట్లలో ఓపెన్ ప్లాట్లు 267 తాత్కాలిక నిర్మాణాలు 54 శాశ్వత నిర్మాణాలు 11 బేస్ మెంట్ లు 106 పాక్షిక నిర్మాణాలు 1 ఉన్నట్లు వీటిపై సమగ్ర విచారణ జరిపి అసైన్డ్ దారులకు చట్టప్రకారం నోటీసులు ఇచ్చి ఆధారాలతో హాజరుకు తెలుపాలన్నారు. పువ్వాడ ఉదయ్ నగర్ లో ఖాళీ ప్లాట్ల విషయమై చర్యలు చేపట్టాలన్నారు. టేకులపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో 33 ఇండ్లకు తాళాలు 20 ఇండ్లు అద్దెకు ఒక ఇల్లు అమ్మడం జరిగిందని వీటిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న నిర్మాణాలు గుర్తించి తొలగించాలన్నారు. కోర్టు కేసుల్లో ఉన్న స్థలాల విషయమై ఫాలో అప్ చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ భూముల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అన్యాక్రాంతం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్ ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్ యువరాజ్ ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు తులసి కృష్ణవేణి సేవలు మరువలేనివి...



**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

మంచి ఉపాధ్యాయురాలిగా ,సామాజిక కార్యక్రమాలలో చురుకుగా వుండే తులసి కృష్ణవేణి అకాల మరణం విచారకరమని డీఈవో రాము అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బచ్చన్నపేట్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తులసి కృష్ణవేణి సంస్మరణ సభ కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి రాము మాట్లాడుతూ ,మంచి ఉపాధ్యాయులను ఎప్పుడు గుర్తుంచుకుంటారని ,విద్యార్థుల శ్రేయస్సు కొరకు పనిచేస్తూ ,చెరగని ముద్ర వేశారని కుటుంబ సహాయార్థం టీఎస్ యుటిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో 6 లక్షల రూపాయలు సహాయం చేయడం నిజంగా అభినందనీయమని అన్నారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ ,విద్యారంగ సమస్యలేకాకుండా సామాజిక స్పృహ కలిగిన సంఘం గా అనుకోని స్థితిలో మరణించిన ఉపాధ్యాయుల కుటుంబానికి రాష్ట్ర స్థాయిలో ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం పనిచేస్తున్నదని ,ఇప్పటి వరకు రాష్ట్రంలో 18 మంది ఉపాధ్యాయుల కుటుంబాలకు ఒక కోటి 8 లక్షల రూపాయలను సహాయంగా అందజేయడం జరిగిందని, ఈ రాష్ట్రంలో ఈ రకంగా సహాయం చేస్తున్న ఏకైక ఉద్యోగ ,ఉపాధ్యాయ సంఘం టీఎస్ యుటిఎఫ్ మాత్రమే అని అన్నారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ,రంజిత్ కుమార్ మాట్లాడుతూ తులసి గారి విద్యార్థుల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేశారని ,వారి మరణం విద్యార్థులకు ,పాఠశాలకు ,సమాజానికి లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు, కోశాధికారి సుధాకర్, జిల్లా కార్యదర్శులు కృష్ణ , మండలం నోడల్ అధికారి డి వి ఎల్ ఎల్ మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్, బాధ్యులు శ్రీధర్, లలిత, నీలకంఠం, పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్, లక్మి, పావని, అశోక్ లతో పాటు వారి భర్త జయకుమార్, పిల్లలు అమృత, విశాల్ తో కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి పోరాట ఫలితంగానే వర్కర్లకు జీతాలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఏఐటియుసి చేసిన పోరాటం ఫలితంగానే తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు జీతాలు విడుదలయ్యాయని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు తెలియజేశారు. నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలలకాలంగా జీతాలు చెల్లించకపోవడంతో వర్కర్లు అనేక ఇబ్బందులు పడ్డారని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఏ యూనియన్ కూడా సమ్మె నోటీసు ఇవ్వటానికి సాహసం చేయలేదని కానీ ఏఐటీయూసీ మాత్రమే సమ్మె నోటీసు ఇచ్చి ప్రభుత్వాన్ని హెచ్చరించిందన్నారు. జీతాల కోసమై కూడా సమ్మె చేయడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతి నెల ఐదో తారీఖున తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వర్కర్లకు జీతాలు విడుదల చేయాలని ఆయన కోరారు. సమ్మె నోటీసు ఇచ్చి జీతాల విడుదలకై సహకరించిన తెలంగాణ రాష్ట్ర మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం నరసింహ ఎండి యూసఫ్ లకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీస్ పై వెంటనే స్పందించి ప్రభుత్వంతో మంతనాలు జరిపి వర్కర్ల జీతాలు విడుదలపై సహకరించిన తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గుండె పొంగు మల్లేష్ సూపర్వైజర్ ఇస్లావత్ వెంకటరమణ వర్కర్లు వీర లాల్ వెంకటలక్ష్మి, యశోద వెంకన్న మాధవి తదితరులు పాల్గొన్నారు.



## ఈటలకు తెలంగాణ మాదిగ దండోరా మద్దతు



**మల్కాజిగిరి, అక్షిత ప్రతినిధి :**

మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసినటువంటి ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు అమరారపు తిరుమలేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తిరుమలేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి మాట ఇచ్చినటువంటి ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా పోటీ చేస్తున్నటువంటి బిజెపి అభ్యర్థులకు తెలంగాణ మాదిగ దండోరా పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. గత దశాబ్ద కాలంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నటువంటి ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన తాళ్లవెంకటేశ్వర్లు



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**

వేములపల్లి మండలం అమనగల్లు గ్రామానికి చెందిన ముండ్ల బిక్షం -గురువమ్మ తృతీయ పుత్రుడు ముండ్ల లింగరాజు - పవిత్ర వివాహవేడుకల లో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వరస్వామి దేవ స్థానం కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధువరులను ఆశీర్వదించి వివాహమహోత్సవశుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన వధువరులు బంధుమిత్రులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

## బిజెపి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**చేర్యాల,ఏప్రిల్ 6 అక్షిత ప్రతినిధి:**

బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో శనివారం బిజెపి నాయకులు జెండా ఆవిష్కరణ చేసి టిఫిన్ బైటెక్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తౌట బాల్ రాజు బీజేపీ చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్ మరియు బిజెపి గ్రామ నాయకులు, మండల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 7 ఏప్రిల్ 2024 | పేజీలు : 8

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



వార్త 7లో

# రైతుల బోనస్‌కై దీక్ష

## పంట నష్టపరిహారం ఇవ్వాలి
## మాజీ ఎంఎల్ ఏ భాస్కర్ రావు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ అధినేతమాజీ సిఎం కేసిఆర్ పిలుపు మేరకు మిర్యాలగూడ పట్టణంలో ఆర్డిఒ కార్యాలయం ఎదురుగా మన మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్రంలో పండిన పంటలకు మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు 500 రూపాయలకు చెల్లిండం %శ్రీ%పై మరియు గ్రామాల్లో పంట నష్టం వివరాలను సేకరించి ఎకరాకు కనీసం 25 వేల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, అలాగే నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు నీళ్లను విడుదల...మిగతా 2లో



## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం...

వార్త 8లో



## నార్త్ ఆమెరికా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

వార్త 8లో

## మల్లారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

గుండె శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారేపల్లి మల్లారెడ్డిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయురారోగ్యాలతో త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్ గంగుల వెంకటరాజ రెడ్డి, చిట్యాల కనకదుర్గ దేవాలయం కమిటీ చైర్మన్ ఆంజనేయులు, ఎర్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





వార్త 2లో

## ఇబ్రహీంపేట్ లోని ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలి

# అసమర్థ కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పాలి



వార్త 2లో



## ఎండ తీవ్రతపై ప్రజల్లో అవగాహన కలిగించాలి

వార్త 8లో

# అసమర్థ కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పాలి

## -రైతుకు అవమానాలు
## -రైతుకు బీఆర్ఎస్ ఒక్కటే భరోసా
## -కేసీఆర్ పాలనలో రైతులు సుభిక్షం
## -వైరా రైతు భరోసా దీక్షలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, మదన్ లాల్

ఖమ్మం/అక్షిత బ్యూరో :

అసమర్థ కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు అడుగడుగునా అవమానాల పాలవుతున్నారని బీఆర్ ఎస్ రైతన్నలకు సంపూర్ణ భరోసా కల్పిస్తుందని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.శనివారం వైరాలో జరిగిన రైతు భరోసా దీక్షలో నామ నాగేశ్వరరావు పాల్గొని, మాట్లాడారు.కేసీఆర్ పాలనలో ప్రోత్సకాలతో అన్నదాతలు సంతోషం గా ఉండి, పెద్ద ఎత్తున పంటలు పండించి రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానం లో ఉంచారని అన్నారు. రైతులను అన్ని విధాలా ఆదుకోవడం తో పాటు పుష్కలంగా సాగునీటి వసతి ని కల్పించి సమయానికి పెట్టుబడి సాయాన్ని అందించడం వల్ల భారీగా పంట దిగుబడి వచ్చిందని అన్నారు. కేసీఆర్ హయంలో రైతన్నలు ఎంతో సుభిక్షంగా ఉన్నారని అన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో అన్నీ కష్టాలే పడుతున్నారని సాగునీరు లేక నోటికాడికి వచ్చిన పంటలు కళ్ళ ముందే ఎండి పోతుంటే రైతుల కళ్ళ నీళ్లపర్యంతమయ్యారని చేసిన అప్పులు తీరే మార్గం లేక ప్రభుత్వం అడుకోకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న దుస్థితి నెలకొన్నదని అన్నారు. గతంలో ఎన్నడూ ఈ దుస్థితి లేదన్నారు. కాళేశ్వరం కట్టి 600 మీటర్ల పైకి గోదావరి నీళు తెచ్చి సాగు నీరందించిన చారిత్రక సీఎం కేసీఆర్ అని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ ఎస్ ఎంపీ లు గెలిస్తేనే పార్లమెంట్ లో తెలంగాణా వాణి వినపడుతుందని అన్నారు. ఒక్క బీఆర్ఎస్ ఎంపీ లుంటేనే రాష్ట్రాన్ని కాపాడగలుగుతారని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచనలో పడ్డారని కార్యకర్తలు సైనికుల్లా పని చేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని అన్నారు. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రైతు బిడ్డ నామ అని గ్రామంలో పుట్టి రైతు కష్టాలు దగ్గరగా చూశారని పోరాట పటిమ గల ఎంపీ నామ అన్నారు. కేంద్రం రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకువస్తే ఎంపీ లను సమీకరించి పార్లమెంట్ లో పోరాడి వాటిని అడ్డుకున్న నాయకుడు నామ అని కొనియాడారు. నామ గెలిస్తేనే జిల్లా గొంతుక పార్లమెంట్ లో వినిపిస్తుందని మన హక్కులు కోసం గర్జిస్తుందని అన్నారు. పార్టీ ఇంచార్జి బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ ఇప్పుడు పరిస్థితుల్లో నామ గెలుపు అనివార్యం అన్నారు. నామ గెలిస్తేనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ దుష్ట పాలనను ప్రజలు అర్థం చేసుకున్నారని కసితో ఉన్నారని ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. నామ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బానాల వెంకటేశ్వరరావు వనమా విశేశ్వరరావు సీతారాములు టౌన్ పార్టీ నాయకులు మండలాల నాయకులు మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# రైతుల బోనస్‌కై దీక్ష

(మొదటి పేజీ తరువాయి)

చేసి గ్రామాలలో చెరువులు, కుంటలు నింపి ప్రజలకు తాగునీటి అవసరాలకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహాదీక్షా చేయటం జరిగింది.. ఇట్టి దీక్షకు నల్లగొండ పార్లమె%శీ%టు బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, డీసీఎంస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్పీ కో-అప్షన్ మెంబర్ మోహ్సిన్ అలీ, ఎంపీపీ ధనవత్ బాలాజీ నాయక్, జడ్పీటీసీ లలిత హాతీరాం నాయక్, అన్నీ మండలాల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, సీనియర్ నాయకులు అన్నాభిమోజు నాగార్జున చారి, నాయకులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి,గడగొజు ఏడుకొండలు, చోవగాని బిక్షం, వీరకోటి రెడ్డి,కట్టా మల్లేష్ గౌడ్, కొండారపు బ్రదర్స్, ధీరావత్ రవి నాయక్, యాదగిరి, హరిబాబు, పాపా రావు, మల్లయ్య,జానకిరెడ్డి,బాసాని గిరి, వడ్డేపల్లి శ్రీనివాస్, కంపశాటి మధుసూదన్, నల్లగంతుల నాగభూషణం, రాజ్ కుమార్, ఫయాజ్, సాదినేని శ్రీను, కుర్ర శ్రీను,రమణ,రమేష్, లావూరి శ్రీను,రమేష్ టక్కు, పిన్న%శీ% యాదగిరి, కందుల నాగిరెడ్డి, సచిన్, సాయన్న, తీరాందాసు విష్ణు, కొట్ట ఆంజనేయులు,హట్టి, ఇంద్రా రెడ్డి,నాగరాజు యాదవ్,సుధాకర్ రెడ్డి, బాల శ్రీనివాస్ నాయుడు, పిన్నబోయిన శ్రీనివాస యాదవ్, నాగరాజు అలగుబెల్లి, రవీందర్ నాయక్, జేరిపోతుల రాములు గౌడ్, లింగయ్య, శేకర్ రావు,మేక రవి, మన్నెం శ్రీనివాస రెడ్డి, టౌన్ మహిళా అధ్యక్షురాలు పెంద్యాల పద్మ, రాఖీ పేరుమాళ్ళ, ఉమా, బచ్చులకురి శ్రీనివాస, నాగవేల్లి యాదగిరి, యల్లయ్య, జానకిరావు, మల్లయ్య, జానకిరెడ్డి, బాసాని గిరి, వడ్డేపల్లి శ్రీనివాస్, కంపశాటి మధుసూదన్, నల్లగంతుల నాగభూషణం, రాజ్ కుమార్, ఫయాజ్, సాదినేని శ్రీను, కుర్ర శ్రీను, రమణ, రమేష్, లావూరి శ్రీను, రమేష్ టక్కు, పిన్న%శీ% యాదగిరి, కందుల నాగిరెడ్డి, సచిన్, సాయన్న, తిరందాసు విష్ణు, కొట్ట ఆంజనేయులు, హట్టి, ఇంద్రారెడ్డి, నాగరాజు యాదవ్, సుధాకర్రెడ్డి, బాల శ్రీనివాస్ నాయుడు, పి. శ్రీనివాస యాదవ్, నాగరాజు అలగుబెల్లి, రవీందర్ నాయక్, రాములు గౌడ్, లింగయ్య, శేఖర్ రావు,మేక రవి, మన్నెం



శ్రీనివాసరెడ్డి, టౌన్ మహిళా అధ్యక్షులు పెండ్యాల పద్మ, రాఖీ పేరుమాళ్ళ, ఉమా, బచ్చులకురి శ్రీనివాస, నాగవేల్లి యాదగిరి, యల్లయ్య, కిషన్ నయ, బాలశంకర్, అయిల వెంకన్న, చిర్ర మల్లేష్, ప్రకాష్ నాయక్, నాగునాయక్, దస్రు, భీమ్లనాయక్, సైదానాయక్ బాణవత, జక్క నాగేశ్వర రావు, గోవిందరెడ్డి, షోయబ్, జగదీష్ బాబు పులి, పుట్టల సందీప్, అశోక్, గురవయ్య, వినోద్, చొక్కారావు, బొగబోయిన రాజు, హన్మూ, దూడియా రమేష్, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపేట్ లోని ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలి

## ధర్మ సమాజ్ పార్టీ, గ్రామస్థులు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ అనుముల మండలం ఇబ్రహీంపేట్ గ్రామశివారులోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండ చూడాలని, ప్రభుత్వమైనా స్వాధీనం చేసుకోవాలని, పేదలకైనా పంచాలని ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి తరీ ఎల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ బాబు, జిల్లా ఇంచార్జి రాంబాబు, కన్వినర్ శీను, కో కన్వీనర్ వెంకన్న, జగన్, మిర్యాలగూడ, అనుముల దామరచర్ల మండల కన్వీనర్లు రాజశేఖర్, సైదులు, రవి మహారాజ్, శేఖర్, కళ్యణ్, వంశీ, మహేష్ శంకర్ గ్రామస్థులు ఎన్. వెంకటయలు శనివారం మిర్యాలగూడ ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావుకు ఫిర్యాదు చేశారు. ఇబ్రహీంపేట్ గ్రామ శివారులో నాగార్జునసాగర్ ఎడమ కాల్వ(ఎన్ఎస్పి) నిర్మాణ సమయంలో ప్రభుత్వం సేకరించిన సర్వే నంబర్లు 16,17, 68, 72లో సుమారు 451ఎకరాలను కొంతమంది అగ్రవర్నలకు చెందిన తమ ఆదినంలో పెట్టుకున్నారని డిసెంబర్ 11, 2033న జిల్లా కలెక్టర్, ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు మార్చి 4, 2024న ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎన్ఎస్పి భూములను సర్వే చేసి ప్రభుత్వం అయిన స్వాధీనం చేసుకోవాలని, పేద ఎస్సి, ఎస్టీ, బిసిలకు పంపిణి చేయాలని వారు కోరారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# అంజని టెక్నో స్కూల్లో విద్యార్థుల నైపుణ్య ప్రదర్శన...

అక్షితన్యూస్ ఘట్కేసర్ శనివారం 6

విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడం కోసమే సైన్స్ ఫెర్ చైర్మన్ సందీప్ రెడ్డి పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి అంజనీ టెక్నో స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులచే నైపుణ్య ప్రదర్శన కార్యక్రమం శనివారం నిర్వహించారు. అంజనీ టెక్నో స్కూల్లో విద్యార్థిని, విద్యార్థులు ఎంతో నైపుణ్యంతో తయారు చేసిన వివిధ రకాల పరికరాలతో సైన్స్ ఫెర్ ప్రదర్శన కార్యక్రమం తిలకించడానికి వచ్చిన తల్లి తండ్రులకు వాటి గురుంచి చిన్నారులు వివరించారు, విద్యార్థుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఉబ్బి తబ్బుబ్బిపోయారు. మా పిల్లల నైపుణ్యాన్ని వెలికితీస్తూ ఇలాంటి ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా విద్యాసంస్థ చైర్మన్ సామల సందీప్ రెడ్డి మాట్లాడుతూ మా విద్యాసంస్థలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల విద్యతో పాటు వలల్లో ఉన్న ప్రతిబను వెలికి తీయడానికి ప్రతీ సంవత్సరం ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. వారి వారి పిల్లలు చేసిన ప్రదర్శనను



తిలకించడానికి విచ్చేసిన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేయడమే కాకుండా వారి పిల్లల ప్రతిభను వారి మొబైల్ ఫోన్లల్లో చిత్రీకరించుకున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు...

# తుక్కు గూడ కాంగ్రెస్ సభకు బైలెల్లిన శ్రేణులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



తుక్కాగుడలో జరిగే కాంగ్రెస్ జన జాతర సభకు వర్ధన్నపేట నియోజక వర్గం, వర్ధన్నపేట మండలం కేంద్రములో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య ఆధ్వర్యములో జెండా ఊపి బయలు దేరారు. ఈ రోజు సాయింత్రం హైద్రాబాద్ తుక్కాగుడాకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ,మల్లికార్జున్ ఖర్గే ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గరాలు హజర్ కానున్నారు, ఈ సభ వేదికలో పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టో ను ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి, పొలసాని దేవేందర్ రావు,అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జన్ను నర్సయ్య, బిరవెల్లి లింగమూర్తి, సినపెల్లి రాజు లు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నేడు ఇఫ్తార్ విందు





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ శేష ప్రసాద్ మహిళా అధ్యక్ష కార్యదర్శులు ఉషశ్రీ సుధారాణి ఆధ్వర్యంలో రేపు సాయంత్రం 6 గంటలకు టీజీవో భవనం నందు ఖమ్మం జిల్లాలోని ముస్లిం ఉద్యోగిని ఉద్యోగులకు ఇఫ్తార్ విందు కార్యక్రమము ఏర్పాటు చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ హాజరవుతారని తెలిపారు. సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ బి శ్యామ్ కోశాధికారి ఎం ఉపేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు ఏ జగన్మోహన్ రావు జాయింట్ సెక్రెటరీ ఏ పరమేశ్వర్ రెడ్డి మహిళా ప్రతినిధి జీ దీపా రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం రామకృష్ణ గౌడ్ కార్య నిర్వాహక సభ్యుడు పి యాదగిరి గౌడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీజీవో జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ అసోసియేట్ ప్రెసిడెంట్ భానోత్ దస్రు ట్రెజరర్ కస్తాల వెంకటేశ్వర్లు లుఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలోని టీఎన్జీవోస్ నాయకులు క్లాస్ ఫోర్త్ సంఘ నాయకులు డ్రైవర్ సంఘ నాయకులు పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సంఘ బాధ్యులు మరియు సిపిఎస్ జిల్లా బాధ్యులు హాజరవుతారని ఖమ్మం జిల్లాలోని ఉన్న ముస్లిం ఉద్యోగిని ఉద్యోగులు తప్పనిసరిగా ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు....

**మన ఆరోగ్యం మన హక్కు...**

**జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సి విక్రం....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ,జనగాం.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం "సందర్భంగా శనివారం రోజున గవర్నమెంట్ హాస్పటల్, జనగాం లో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ సి విక్రమ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు... ఈ సంవత్సరము "మన ఆరోగ్యం మన హక్కు" అనే నినాదంతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ సి విక్రమ్ మాట్లాడుతూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటే సగం ఆరోగ్యము ఉన్నట్లే అన్నారు. ప్రతిరోజు గవర్నమెంట్ హాస్పిటల్ కు వచ్చే పేషెంట్లను డాక్టర్స్ చూసి చూసి తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదు అన్నారు. డాక్టర్స్ కూడా ప్రతి సంవత్సరము వారు మెడికల్ చెక్ అప్ చేయించుకోవాలి అన్నారు. "మన ఆరోగ్యం మన హక్కు" అనేది అందరికీ వర్తిస్తుంది అన్నారు. ఒకప్పుడు గవర్నమెంట్ హాస్పిటల్ అంటే భయపడేవారు .అది ఇప్పుడు చాలా అభివృద్ధి చెందింది పరిశుభ్రంగా ఉన్నాయి అన్నారు. గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ, గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్లు పెరిగారు మరియు స్టాఫ్ పెరిగారు ఇప్పుడు పేషంట్లకు ఎలాంటి టైం వృధా కాకుండా వెంటనే టెస్టులు( పరీక్షలు) నిర్వహిస్తున్నారని తెలిపారు..ఇక్కడ గవర్నమెంట్ హాస్పిటల్ లో అన్ని రకాల టెస్టులు జరుగుతున్నాయి అన్నారు .పేషెంట్లు చివరి దశలో ఎవ్వరూ లేని వారికి కూడా అన్ని సదుపాయాలు ఉన్నాయి అన్నారు. తదుపరి లీగల్ ఎయిట్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ మంచాల రవీందర్ (రవీంద్ర) ,అసిస్టెంట్ లీగల్ ఎయిట్ డిఫెన్స్ కౌన్సిల జ్యోష్టా, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్ శ్రీహరి అక్కడ ఉన్నవారికి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్స్ స్టాఫ్.. అక్కడి పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్లో పేకాట రమ్మీ ని తొలగించండి..నిమ్మల

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆన్లైన్ పేకాట రమ్మీ కి అనుమతులను ఇచ్చి లక్షలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులు పేకాటలో పడి నష్టపోయి ఆత్మహత్యలు చేసుకొనుచున్నారు భారత ప్రభుత్వము ఆన్లైన్ ద్వారా రమ్మీ పేకాట ఆడడానికి పర్మిషన్లు మంజూరు చేశారు దీనివల్ల నిరుద్యోగ యువకులు ఆన్లైన్ ప్రైవేట్ అధిక వడ్డీలకు రుణాలు తీసుకుని ఆన్లైన్ లో పేకాట రమ్మీ ఆటలు ఆడి డబ్బులు పోగొట్టుకొని రుణ బాధితులకు రుణాలు చెల్లించకుండా రుణ వేధింపులకు గురవుతూ ఆత్మహత్యలు చేసుకోవడానికి దారి తీస్తున్నాయి కావున దీనికి బాధ్యులు భారత ప్రభుత్వమే కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతుంటే వారిపై పోలీస్ డిపార్ట్మెంట్ కేసులు బనాయించి వారిని పేకాట ఆడకుండా నిరోధిస్తున్నారు పోలీసుల చర్యలు ప్రశంసనీయము. పోలీసులు వారి కర్తవ్యాన్ని నిర్వహించుచుంటే భారత ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా పేకాట ఆడడానికి పర్మిషన్ మంజూరు చేస్తున్నారు వారిని పట్టుకోవడానికి పోలీసులకు ఎటువంటి అధికారాలు లేవు కావున వెంటనే భారత ప్రభుత్వము పేకాట ఆర్మీ ఆన్లైన్ యాప్ ను రద్దు చేయాలని అలా చేయకుంటే దేశంలో నిరుద్యోగులు చనిపోయిన బాధితుల కుటుంబాలు భారత ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ప్రభుత్వము ఆన్లైన్ పేకాట రమీను నిరోధించాలని ఆయన అన్నారు.

# అదనపు కట్నం తేలేదని ఇంటి నుంచి గెంటేసిన భర్త అత్తగారి ఇంటి ముందు భార్య ఆందోళన

**అక్షితన్యూస్ ఘట్కేసర్ శనివారం 6**

అదనపు కట్నం తీసుకు రాలేదని ఇంట్లోకి రానివ్వడం లేదని ఓ యువతి అత్తారింటి ముందు శనివారం ఆందోళనకు దిగింది. ఘట్కేసర్ ఎన్ఎఫ్సీ నగర్ రైల్వే గేటు సమీపంలో నివాసం ఉంటున్న విష్ణువర్ధన్ రెడ్డికి బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన రాధికతో 2021 నవంబరులో వివాహం జరిగింది. వీరికి 2 సంవత్సరాల కూతురు ఉంది. అదనపు కట్నం తేలేదని ఇంట్లో నుంచి బయటకు గెంటేయడంతో ఇంటి ముందు ఆందోళనకు దిగింది.



# ఓటరు అవగాహన సదస్సు నిర్వహించిన తుర్కాయంజల్ పుర కమిషనర్ సత్యనారాయణ రెడ్డి

**అక్షిత ప్రతినిధి తుర్కాయంజల్ :**

తుర్కయంజాల్ పురపాల సంఘం ఇంజాపూర్ లో ని స్కూప్స్ ఐస్ క్రీం కంపెనీ లో ప్రత్యేక ఓటరు నమోదు మరియు ఎన్నికల భాగస్వామ్యం (స్ వి ఇ ఇ పి) అవేర్నెస్ క్యాంపెయిన్ను నిర్వహించడం జరిగింది. మరియు ఓటింగ్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం మరియు ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటు వేయడంలో అర్హులైన ప్రతి ఓటరు పాల్గొనేల ప్రోత్సహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో శ్రీ బి. సత్యనారాయణ రెడ్డి, తుర్కయంజల్ మున్సిపల్ కమీషనర్బీ ఈ ఈ హరీష్, వార్డ్ ఆఫీసర్స్ బి శ్రీనివాస్ , కృష్ణవేణి , జవాన్ నవీన్ , కార్తీక్ , అఖిల్, భార్గవ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .



# శ్వేతార్కలో ఘనంగా జరిగిన శని త్రయోదశి పూజలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో కొలువై ఉన్న కాకి వాహనముతో జేష్ఠ సమేతముగా ఉన్న శనీశ్వర స్వామి వారికి త్రయోదశి పూజలు ఘనంగా నిర్వహించడం జరిగినది. దేవాలయ పరిపాల నిర్వహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తులు ప్రత్యేక శని యంత్ర పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శని త్రయోదశి మన దేవాలయంలో విశేష పూజలు అభిషేకాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి పూజా కార్యక్రమాలు చేసుకుంటారు అని ఈ పద్ధతిలో శనిపుజలు చాలా అరుదుగా జరుగుతుందని శనిసింగణపూర్ లో ఇలా పూజ చేస్తారని అక్కడి తరువాత మళ్ళీ ఇక్కడే ఈ పద్ధతిలో పూజలు చేస్తామని అన్నారు. పూజానంతరం అన్నపూర్ణ భవన్లో అన్నదానం కూడా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు మేనేజర్ లక్క రవి సిస్టర్



మేజర్ దుర్గం సుధీర్, పిఆర్ఓ మణిదీప్ ఎలక్ట్రికల్ మేనేజర్ శ్రీనివాస్ పుల్యాల అరుణ్ రెడ్డి శ్రీనివాసరావు పద్మ దేవాలయ అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపాటి హరికృష్ణ స్వామి మనోజ్ ఉపాధ్యాయ రోహిత్ త్రిపాఠి హర్షిత్ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్‌ఫిల్ గ్యాస్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి కి సహకారం: బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే




**వరంగల్, అక్షిత బ్యూరో:**

ల్యాండ్‌ఫిల్ గ్యాస్ ద్వారా విద్యుత్ (ఎల్ ఎఫ్ జీ) ఉత్పత్తి కి సహకారం అందిస్తామని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లో దక్షణ కొరియా కు చెందిన సేజింగ్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా కంపెనీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ల్యాండ్‌ఫిల్ గ్యాస్(ఎల్ ఎఫ్ జీ) విద్యుత్ ఉత్పత్తి ని వివరిస్తూ వేస్ట్-టు-ఎనర్జీ, కార్బన్ క్రెడిట్ అంశాల్లో ప్రత్యేకత కలిగి ఉన్నామని, ల్యాండ్‌ఫిల్ నుండి సేకరించిన ల్యాండ్‌ఫిల్ గ్యాస్‌ను ఉపయోగించి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరుగుతు ందని, కొరియాలో ఇప్పటికే 13 ఎల్ ఎఫ్ జీ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులను విజయవంతం గా పూర్తి చేయడం జరిగిందని,డిజైన్, సేకరణ, నిర్మాణం తో పాటు ఆపరేషన్‌ను ను విజయవంతం గా నిర్వహించామని, చైనా, వియత్నాం, థాయ్‌లాండ్ , ఉజ్బెకిస్తాన్ దేశాలలో ఎల్ఎఫ్‌జి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులను నిర్వహించిన అనుభవం ఉందని,ఎల్.ఎఫ్ జీ విద్యుత్ ఉత్పత్తి ద్వారా దుర్వాసన మరియు వ్యర్థాల వల్ల కలిగే పర్యావరణ కాలుష్యం వంటి సమస్యలకు పరిష్కారం లభించడం తో పాటు స్థానికం గా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చునని, ఎల్ ఎఫ్ జీ ను వెలికితీసిన తర్వాత మిగిలిన అంత్య ఉత్పన్నాలతో స్థిరీకరించబడిన ల్యాండ్‌ఫిల్ సైట్‌లలో పార్క్, గోల్ఫ్ కోర్స్ మొదలైనవాటిగా ఉపయోగించుకో వచ్చునని వరంగల్‌లో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసిన తర్వాత ఎల్ఎఫ్‌జి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్ట్‌ను చేపట్టడానికి తాము ఆసక్తి గా ఉన్నామని నగరం నుండి సేకరించిన సమాచారాన్ని సమీక్షించడం జరిగిందని తెలిపారు.ఇట్టి ప్రాజెక్టును విజయవంతంగా నిర్వహిస్తే, వ్యర్థాల వల్ల ఏర్పడే పర్యావరణ సమస్యలు పరిష్కారం అవడం తో పాటు,విద్యుత్ సరఫరా కుడా ప్రభావవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ రాం పూర్ డంపింగ్ యార్డ్ లో నిల్వ ఉన్న చెత్త వ్యర్దాల నుండి ఎల్ ఎఫ్ జీ విడుదల అవుతుందని,ఇట్టి ప్రాజెక్ట్ ను నిర్వహించడం ద్వారా స్థానికం గా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చునని,ఏర్పడ్డ అంత్య ఉత్పత్తుల ద్వారా గుంతలను పూడ్చవచ్చునని కమీషనర్ తెలిపారు.అనంతరం దక్షిణ కొరియా ప్రతినిధులు క్షేత్ర స్థాయి లో రాంపూర్ డంప్ యార్డ్ ను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమం లో సేజింగ్ కంపెనీ డైరెక్టర్ డి వై కిమ్ ప్రతినిధి అభిషేక్ రాజ్ తో పాటు సి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ సంజయ్ కుమార్ ఏ ఈ సంతోష్ కుమార్ స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలను మోసం చేసేకాంగ్రెస్ పార్టీకి రాజకీయ పతనం తప్పదు-

**కోదాడ అక్షిత ప్రతినిధి**

స్థానిక కోదాడ పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అద్వర్య%శీ%లో గౌరవ మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహం ముందు చేపట్టిన నిరసన కార్యక్రమం లో ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేశ్ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ లు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ 12 నియోజకవర్గాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని గత%శీ%లో రేవ%శీ%త్ రెడ్డి జెడ్ పి టి సి స్థాయి నుండి ఎమ్మెల్యే,ఎంపి,నేడు ముఖ్యమ%శీ%త్రి వరకు మాదిగ లు అండగా ఉన్నారని పలు మార్లు చెప్పి నేడు 12 శాతం ఉన్న మాదిగ సామాజిక వర్గానికి ఒక్క ఎంపీ సీటు ఇవ్వకుండా రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నాన్ని యావత్ మాదిగ జాతి గమనించాలని అవేదన వ్యక్తం చేస్తూ, మన జాతీ కి అన్యాయ%శీ% చేయాలనుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేయాలని హెచ్చరిస్తూ, మాదిగలకు జనాభా పరంగా రావాల్సిన ఎంపీ సీట్ల ను ఇవ్వాలని డిమాండ్ చేశారుఈ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిఏపూరి సత్యరాజు ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ చిలుకూరు మండల అధ్యక్షులు మల్లెపంగు సూరి బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు కొండపల్లి సూర్య ప్రకాష్ ఎం ఆర్ పి ఎస్ చిలుకూరు మండల ఉపాద్యక్షులు మెరిగ రామారావు ఎం.ఆర్.పి.ఎస్ పట్టణ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు బచ్చలకూరి వెంకన్న, ఇరుగు శ్రీరాములు, ఏపూరి గోపి, కుడుముల వెంకట్, రాయల గోపి, కొండపల్లి సూరి బాబు, పిచ్చయ్య లు పాల్గొన్నారు



# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి**

**- బిజెవైయం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి అక్కేనపల్లి సైదులు**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవంను బిజెవైయం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి అక్కేనపల్లి సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ లో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో పాల్గొని రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో ఎలా ప్రచారం





చేయాలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ సారథ్యంలో దేశం ప్రపంచ దేశాలకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ సీటు గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ 5వార్డు మెంబెర్ సింగం లింగుస్వామి,బిజెపి కో ఆప్షన్ మెంబెర్ మందడి శిధర్ రెడ్డి,బిజెపి నాయకులు మెడ బో యిన మల్లిఖార్జున్,బిజెవైయం యువ నాయకులు నూకల సైదులు, అక్కెనపల్లి వెంకన్న, సింగం మత్స్యగిరి,రేఖ నరసింహ, పోషబోయిన మాధవ్, పండుగ శ్రీశైలం,మెడబోయిన మహేష్, చెరుకు గణేష్,మెడబోయిన కృష్ణ,బైరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడకు బయలుదేరిన బచ్చన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పార్లమెంట్ భాగంగా తుక్కుగుడా లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం నిర్వహిస్తున్న జన జాతర బహిరంగ సభకు జనగామ డిసిసి అధ్యక్షులు, కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రేడ్డి... ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు బచ్చన్నపేటకు చేరుకున్నారు. అనంతరం తుక్కుగూడకు భారీ ర్యాలీ నిర్వహించి, బాంబులు పేల్చి, వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నూకల బాల్ రేడ్డి, కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు...

# బి.టి రణదివే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే బి.టి రణదివేకు ఘన నివాళి అని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. భారత కార్మిక ఉద్యమ నేత బి.టి రణదీవె 34 వ వర్థంతి సందర్బంగా రామన్నపేటలో సిఐటియు ఆద్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ బి.టి రణదివే దేశ వామపక్ష ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి కార్మికోద్యమ సారధి సిఐటియు వ్యవస్థాపక సభ్యులుగా ఉంటే అనేక కార్మిక పోరాటాలకు,వేతన చట్టాలకు సారధ్యం వహించారన్నారు. శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలని,యాజమాన్య దోపిడీ అరికట్టాలని కార్మికులను కూడగట్టి ఉద్యమించాడన్నారు. చివరి దాకా పీడిత ప్రజల గొంతుకై నిలిచాడన్నారు. అనేక ఉద్యమాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను ప్రస్తుత మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ నూతన లేబర్ కోడ్ ను ఆచరణలోకి తెచ్చి సంఘటితంగా పోరాడకుండా కుట్రపన్నుతుందన్నారు. దేశ రాజకీయాలను పెట్టుబడిదారులు శాసిస్తూ పాలకులను తమ గుప్పిట్లో పెట్టుకుంటున్నారన్నారు. అవినీతిపరులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పిస్తూ కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు. బి.టి రణదివే స్ఫూర్తితో కార్మిక పోరాటాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి,వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య,సిఐటియు మండల కన్వీనర్ గొరిగె సోములు,జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,మండల నాయకులు వంగాల మారయ్య,నకిరెకంటి రాము,తరిగొప్పుల వెంకట్ రెడ్డి,పిట్టల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలో స్థానిక మార్కెట్ యార్డ్ నందు జిల్లా గ్రామీణ అభివృద్ధి సమస్త సెర్ప్ ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. స్త్రీ నిధి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు నాంపల్లి మండల సమైక్య అధ్యక్షురాలు గాలెంక ఇందిర ఏపీఎం వినోద్ కుమార్ పాల్గొని అనంతరం ఆమె మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ 2203 కామన్ గ్రేడ్ రూ. 2183 కొనుగోలు చేయబడును అన్నారు.రైతులందరు వరి ధాన్యాన్ని తూర్పాల పట్టుకొని తాలు మట్టి పెథలు లేని ధాన్యాన్ని మాత్రమే తీసుకురావాలి అన్నారు. వరి ధాన్యం తీసుకువచ్చిన రైతులు 1 భూమి పట్టా పాసు బుక్కు జిరాక్స్,2 ఆధార్ కార్డు జిరాక్స్,3 బ్యాంక్ ఎకౌంటు బుక్ జిరాక్స్ తీసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. వరి దాన్ని కొనుగోలు కేంద్రంలో రిజిస్ట్రేషన్ సీరియల్ ప్రకారం చేస్తారన్నారు. తేమ 17% లోపు ఉండాలి అన్నారు. ప్రతి రైతు నుండి ఎకరాకు 32 క్వింటాళ్ల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయబడును అన్నారు.ఈ కార్యక్రమంలో సీసీ ఏం సత్యనారాయణ, పి నాగమణి, సత్తయ్య , శ్రీశైలం, కమిటీ మెంబర్స్ బిరుదొజు యాదమ్మ, భవాని, పరాన, చంద్రకళ, రైతులు శ్రీనివాస్ రెడ్డి, కాశయ్య, కృష్ణయ్య, రమేష్, సాగర్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలు పంపిణీ.

**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ పట్టణంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలుసేవ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ హాజరై కొమరబండ గ్రామంలో అంగన్వాడి స్కూల్లో పిల్లలకు స్టడీ టేబుల్స్, పేదలకు చీరలు, దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గుడ్ విల్ విసిట్ లో భాగంగా నవరత్నాల సేవా కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ ని వాసవి క్లబ్ అధ్యక్షులు వంగవీటి నాగరాజు, సెక్రెటరీ చిత్తలూరి భాస్కరరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, వాసవి క్లబ్ ఐఈసి వంగవీటి వెంకట గురుమూర్తి, రీజియన్ చైర్మన్ చల్లా లక్ష్మీ నరసయ్య, జెడ్ సి ఇమ్మడి సతీష్ లు అందరూ ఘనంగా సన్మానించారు. అదే విధంగా కోదాడ బైపాస్ వై జంక్షన్ వద్ద వెల్కమ్ బోర్డు, 25 కే సి జి ఎఫ్ లు, 10 కొత్త మెంబర్షిప్ లు, చేయించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు వంగవీటి నాగరాజు మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, భవిష్యత్తులో కూడా సేవ కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐపిసి గరిణి శ్రీనివాసరావు, డి ఐ లు జగిని ప్రసాద్, వంగవీటి లోకేశ్వరరావు, వాసవి క్లబ్ విజయం అధ్యక్షులు గుండా ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఛలో తుక్కుగూడ ..కల్లు శ్రీనివాస్ రెడ్డి

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

తుక్కుగూడలో ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ జన జాతరకు వస్తున్న అశేష ప్రజానీకం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల సందర్భంగా మాడుగుల పల్లి మండలం లోని ఇందుగుల గ్రామపంచాయతీ పరిధిలోర్యాలీగా తరలివస్తున్న ప్రజలను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కల్లు శ్రీనివాస్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మునుగోటి యాదగిరి, గ్రామ శాఖ గౌరవాధ్యక్షులు బాల్ ని ఇంద్రారెడ్డి, తాందారుపల్లి నాగరాజు, కల్లు జగన్ రెడ్డి, గవ్వ సైదిరెడ్డి, పందిరి ఎల్లయ్య, శంకర్, దయాకర్, పెరిమల నాగయ్య, పందిరి రాజశేఖర్ మైనం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఖానాపూర్ మండల పరిధిలోని అశోకనగర్ లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా వ్యవస్థను జిల్లా పంచాయతీ అధికారి కల్పన, మండల ప్రత్యేక అధికారి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, లతో కలిసి పరిశీలించారు. గ్రామాల్లో చివరి ఇంటి వరకు త్రాగునీటి సరఫరా క్రమం తప్పకుండా జరగాలన్నారు. గ్రామంలో ప్రజలను నీటిసరఫరా తీరును అడగగా సంతృప్తి వ్యక్తం చేశారు. బోర్వెల్స్, చేతి పంపుల పనితీరుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ మిషన్ భగీరథ తాగునీటి సరఫరా అనివార్య కారణాల వలన నిలిచిపోతే ప్రత్యామ్నాయంగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మరమ్మతులకు గురైన బోర్లు, చేతి పంపులను వెంటనే బాగుచేయించాలని సూచించారు. సర్పంచులు లేనందున ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు సందర్శించి తాగునీటి ఎద్దడి రాకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ఓవర్హెడ్ ట్యాంకులను, బోర్ల ను పరిశీలించి నీరు ప్రజలకు తగినంతగా సరఫరా చేస్తున్నారా అని కార్యదర్శులను అడిగితెలుసుకు న్నారు.కలెక్టర్ వెంట డీఈ ఓ వాసంతి, ఎంపీడీఓ , తహసీల్దార్, ఎంపీఓ, ఏపీఓ, గ్రామ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.జెడ్పిహెచ్ఎస్, ఎంపిహెచ్ ఎస్ పాఠశాలలను సందర్శించిన కలెక్టర్అనంతరం జిల్లా కలెక్టర్ ఖానాపూర్ మండలంలోని జెడ్పిహెచ్ఎస్, కెజిబివి పాఠశాలలను, అశోక్ నగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా గుర్తించి చేయవలసిన మరమ్మత్తులు పరిశీలించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించుకొని అభివృద్ధి చేసుకోవాలన్నారు.



# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప...

## జనగామ జిల్లా తమ్మడపల్లి స్వగ్రామంలో 189వ బూత్లో ఇంటి వద్ద పార్టీ జెండా ఎగరవేశారు....





**జనగామ/ తమ్మడపల్లి, అక్షిత ప్రతినిధి:**

శనివారం రోజున 44 వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా...! బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశానుసారం... బీజేపీ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప... జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం తమ్మడపల్లె గ్రామంలోని 189 బూత్ లో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, బూత్ నాయకులు, గ్రామ నాయకులతో కలిసి టిఫిన్ భైటక్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా బేజాడి బీరప్ప మాట్లాడుతూ జన్ సంఘ్ స్థాపించినప్పటి నుండి ఇప్పటి వరకు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ , వాజ్ పెయి నుండి నరేంద్ర మోడీ ల వరకు ప్రతి నాయకుడు ,ప్రతి కార్యకర్త దేశం కోసం ధర్మం కోసం నమ్మిన సిద్దాంతం కోసం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి దేశం ప్రథమం, పార్టీ ద్వితీయము తర్వాత వ్యక్తిగతం అని నమ్మి ఎలాంటి పదవులు, డబ్బుకి ఆశ పడకుండా పార్టీ సేవలో పునీతులవుతున్న తోటి నాయకులకు , కార్యకర్త మిత్రులకు బీజేపీ పార్టీ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం దేశ అభివృద్ధి కోసం నిస్వార్ధంగా అవినీతి రహితంగా పాలన చేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలిపారు. జమ్మూ కాశ్మీర్కు ప్రత్యేక రాష్ట్రంగా గుర్తించడానికి ఉద్దేశించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడం, జి.ఎస్.టి తీసుకురావడం , స్వచ్ఛ భారత్, ఆర్థిక నియంత్రణ , బ్యాంకులను కలపడం , స్కూల్స్ , కాలేజీలలో కామన్ యూనిఫామ్,గోవధ నిషేధం, అయోధ్య రామమందిర నిర్మాణం , కాశీ నగరం సుందరికరణ, విదేశీ మత మార్పిడిలపై నిషేధం, జన నియంత్రణ చట్టం, కోవిడ్ సమయంలో ప్రజలకు ఎంతో మేలు చేసే నిర్ణయాలు తీసుకోవటం జరిగింది అని అన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేయడంలో భారతీయ జనతా పార్టీ చాలా వరకు విజయం సాధించిందని, ఇలా దేశంలో అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకుని రావడం జరిగిందని, నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని మూడోసారి ముచ్చటగా గెలిపించాలని మచ్చలేని నాయకుడు ప్రజా సేవకుడు ప్రజల కోసమే అంకితమైన వ్యక్తి అందుకు తెలంగాణ ప్రజలంతా నరేంద్ర మోడీ వైపే చూస్తున్నారని మే 13 వ తారీకున జరగబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి బూత్ లో కార్యకర్తలు ,బూత్ అధ్యక్షులు, బూత్ నాయకులు కష్టపడి పనిచేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి అయిన బూర నర్సయ్య గౌడ్ భారీ మెజార్టీతో గెలిపించాలని జనగామ జిల్లా, జనగామ నియోజకవర్గం, బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామం ప్రజలను, మహిళలను, యువకులను, నాయకులను, కార్యకర్తలను, బిజెపి శ్రేణులను కోరుతున్నాను.

# సీనియర్ ఫోటోగ్రాఫర్ రవి మృతి బాధాకరం

## ఘనంగా నివాళులర్పించిన కోదాడ ఫోటోగ్రాఫర్స్



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ గుండు. రవి శుక్రవారం ఖమ్మం జిల్లా ముదిగొండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని శనివారం కోదాడలోని వారి నివాసానికి తీసుకువచ్చారు. కాగా విషయం తెలుసుకున్న తోటి ఫోటోగ్రాఫర్లు పట్టణంలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహిస్తూ ఫోటోగ్రాఫర్ రవి అమర్ హై అంటూ నినాదాలు చేశారు. వృత్తి పట్ల ఎంతో గౌరవంగా నిజాయితీతో ఉండే రవి చనిపోవడం చాలా బాధాకరం అన్నారు అనంతరం వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తన తండ్రి బతికున్నాడా చనిపోయాడని అభం శుభం తెలియని రెండేళ్ల బాబు చనిపోయిన తండ్రిని ముద్దు పెట్టడం చూసి అక్కడున్న కుటుంబ సభ్యులను కండతడి పెట్టించాయి కుటుంబ సభ్యుల రోదనలు చూసి అక్కడ ఉన్న వారంతా కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో



ఫోటోగ్రాఫర్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్ మాజీ అధ్యక్షులు జెమిని నరేష్ జూలూరు బసవయ్య సప్తగిరి రామకృష్ణారెడ్డి,శేఖర్,వర్మ ఉపేందర్ శేషు ప్రభాకర్ శ్రీరామ్ వీరన్న సైదాచారి కృష్ణమూర్తి నరసింహ నరేష్ ఎస్, ఎస్. శ్రీను, ఉపేందర్, దస్తగిరి, స్వామి, ప్రభాకర్,ఉప్పతల. శ్రీను, నరేష్ పాల్గొన్నారు.



# స్వీప్ ప్రచార కార్యక్రమాలతో ఓటర్లలో చైతన్యం తేవాలి...

## జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి, రిజ్వాన్ భాషా షేక్ ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భారత ఎన్నికల సంఘం చేపడుతున్న స్వీప్ ప్రచార కార్యక్రమాలు ఓటర్లను చైతన్య వంతులను చేస్తూ అవగాహన పెంపొందించేలా విభిన్న రీతులలో చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం నిబంధనలను పురస్కరించుకొని చేపడుతున్న స్వీప్ ప్రచార కార్యక్రమాల నిర్వహణ తీరును అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఓటు హక్కు విశిష్టతను తెలియ పరుస్తూ ఓటర్లను చైతన్య వంతులను చేయడంలో, అవగాహనపరిచేందుకు చేపడుతున్న స్వీప్ కార్యక్రమాలు ఓటరు తన ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకునేలా బాధ్యతను గుర్తుకు తెచ్చేలా విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు.కళాశాలలలో ఆసక్తి కలిగిన విద్యార్థులను బ్రాండ్ అంబాసిడర్లుగా గుర్తిస్తూ ఫైవ్ కె రన్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదన్నారు.అదేవిధంగా గ్రామస్థా యిలో మహిళా సంఘాలకు పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టి ఇంటింటికి ప్రచారం నిర్వహించాలన్నారు.మహిళల్లో ఐక్యత నెలకొల్పే దిశగా రంగోలి కార్యక్రమాలు చేపట్టాలని, ఓటు ఆవశ్యకతను తెలియజేసేలా పోటీ తత్వం నెలకొల్పి విభిన్న కార్యక్రమాలతో ప్రచారం చేపట్టాలన్నారు.ఫ్లెక్సీలతోనూ ఫ్ల కార్డులతోను నినాదాలు చేయిస్తూ ఎన్జీవోస్ టీఎన్జీవోస్ ఉద్యోగస్తులతో బైక్ ర్యాలీలు నిర్వహించాల న్నారు. గ్రామ సమైక్యలతో గ్రామాల లోనూ, మెప్మా మహిళలతో వాడలలోనూ మండల కేంద్రాలలోనూ సభలు నిర్వహించుకునేందుకు స్టేజి, మైకు ఏర్పాట్లకు మొబైల్ వ్యాను ద్వారా ప్రత్యేక ఏర్పాటు చేసుకోవాలని



సూచించారు.యువ ఓటర్ల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉన్నందున ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు మహిళా ఓటర్ల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని, పోలింగ్ కేంద్రాల వారీగా ఓటు శాతం తక్కువగా పోలైన ప్రాంతాలను గుర్తించి ఓటు శాతం పెరిగేలా సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఆదిశగా అధికారులు కృషి చేయాలన్నారు.ప్రతి స్వీప్ కార్యక్రమంలోనూ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మే, 13 వ తేదీని ప్రదర్శింప చేయాలన్నారు.స్వచ్ఛంద సంస్థల సహకారంతో సమాజంలోని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రతిభావంతులను గుర్తించి ఓటరు చైతన్య కార్యక్రమాలలో పాల్గొనేలా కృషి చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో అనిల్ కుమార్ జనగామ గన్ పూర్ స్టేషన్ ఆర్డీవోలు కొమరయ్య వెంకన్న స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

### -మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇవ్వాలి...

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే నెరవేర్చాలని జనగామ ఎమ్మెల్యేపల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేసారు. శనివారం బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పిలుపుమేరకు జనగామ జిల్లా కేంద్రంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ...వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి..రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయాలి..కౌలు రైతులకు హామీ ఇచ్చిన విధంగా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ధాన్యానికి మద్దతు ధర అందించడంతోపాటు 500 రూపాయల బోనస్ చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల రైతులు సాగునీరు అందక పంట నష్టపోయారన్నారు. పంట నష్టపోయిన రైతాం గానికి ఎకరాకు 25వేల రూపాయల నష్టపరిహారం అందించాలన్నారు. దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచిన హామీలు పూర్తి చేయని కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నిరసన దీక్షలో జనగామ జిల్లా పరిషత్ అధ్యక్షులు గిరబోయిన భాగ్యలక్ష్మి, జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున, జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, బారాస నాయకులు, కార్యకర్తలతో పాటు రైతులు పాల్గొన్నారు..

# వాసవి క్లబ్ విజయం ఆధ్వర్యంలో వెల్కం బోర్డు, సభ్యత్వాలు ప్రారంభం




**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో వాసవి క్లబ్ విజయం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన వెల్కమ్ బోర్డును ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆర్ రవిచంద్రన్ ప్రారంభించడం జరిగింది గుడ్ విల్ విజిట్ కింద కోదాడ రావడం జరిగినది వారితోపాటు 104 ఏ గవర్నర్ రాచర్ల కమలాకర్ క్యాబినెట్ సెక్రటరీ పబ్బతి వేణుమాధవ్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య ఐఇసి ఆఫీసర్ వంగవీటి గురుమూర్తి డిస్టిక్ జిఎస్టి టీం వంగవీటి రమేష్ ఐఎస్పి తో కలిసి . వాసవి క్లబ్ విజయం కోదాడ వారు ఏర్పాటుచేసిన వెల్కమ్ బోర్డు ఐదు కేజీఎఫ్ లు కొత్త వాసవి మెంబర్స్ని జాయిన్ చేపించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ విజయం కోదాడ ప్రెసిడెంట్ గుండా ప్రవీణ్ కుమార్ ట్రెజరర్ యాదా కిరణ్ జెడ్సి ఇమ్మడి సతీష్ బాబు రీజియన్ చైర్మన్ చల్లా లక్ష్మీ నరసయ్య ఐపిసి శ్రీనివాసరావు ఆర్ ఈ సి బండారు శ్రీనివాసరావు డి ఐ జిగిని ప్రసాద్ డి ఐ లోకేష్ దుర్గాప్రసాద్ ప్రెసిడెంట్ వంగవీటి నాగరాజు ప్రసాద్ రంజిత్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి దాతలుగా ఉన్నవారు ఓరుగంటి నారాయణ ధనలక్ష్మి అండ్ సన్స్ జ్యువెలరీస్ నిర్వాహకులు ఓరుగంటి వెంకట బ్రహ్మం రాము ఓరుగంటి నవీన్ కుమార్ నిఖిల్ స్పాన్సర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాలి

### - విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలి

### రామన్నపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. చందన

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**






విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నతస్థాయికి చేరుకోవాలని రామన్నపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. చందన కోరారు.రామన్నపేట మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవాన్ని స్థానిక జె.పి గార్డెన్స్ లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. చందన మాట్లాడుతూ మారుతున్న నేటి సామాజిక మార్పులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థి దశలోనే వారిలో నైతిక విలువలు పెంపొందించే విదంగా విద్యాబోధన సాగించాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళల పట్ల, అమ్మాయిల పట్ల సమాజంలో చిన్నచూపు, వివక్ష కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్త్రీ లలో ఆత్మ గౌరవం, మనోధైర్యం పెంపొందించడానికి అనుకూల పరిస్థితులు నెలకొల్పాలని సూచించారు. ప్రముఖ సాహితీవేత్త, మదురకవి కూరేళ్ళ విఠలాచార్య మాట్లాడుతూఒక వ్యక్తి సర్వతోముకాభివృద్ధి విద్యా అత్యంత కీలకమైన పాత్ర పోసిస్తుందని అన్నారు.. సమాజంలో కీలకమైన మార్పులు తీసుకురావడం ఒక విద్యా వ్యవస్థ ద్వారానే సుసాధ్యం అవుతుందని అన్నారు. చిన్ననాటి నుంచి విద్యార్థుల లో పుస్తక పఠనం అలవర్చాలని ఉపాధ్యాయులను కోరారు. ఎం.పి.పి నాగటి ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతున్న క్రిష్ణవేణి పాఠశాల ఉపాధ్యాయులను, ఆ విదంగా ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యంను కొనియాడారు. అనంతరం పాఠశాల విద్యార్థుల వివిధ నృత్య ప్రదర్శనలు అందరి విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు పలుసం మాధవి, కనతాల సాయి శ్రీ లను యాజమాన్యం ఈ సందర్భంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జెవిఎన్ఎస్ మణి, డైరెక్టర్లు జెల్ల వెంకటేశం, ఊట్కూరి నర్సింహా, ఎండి అజీమోద్దీన్, ఉపాధ్యాయులు రషీద్, మురళి, నరేష్, ప్రవీణ్, అయితరాజు శ్రీనివాస్, సత్తయ్య, స్వామి, శ్రీనివాస్ జానకి, ఉమారాణి, లక్ష్మీదేవి, పునందాస్, వినోద, మహాలక్ష్మీ, మానస, విజయలక్ష్మి కరుణ, మమత, లావణ్య,అస్మా, సుమయా, తేజ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



# అనాధ విద్యార్థి గృహం ఒక దేవాలయం:

### ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవురెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి:**

ఎల్ బి నగర్ చిత్రా లే అవుట్ లోని అనాథ విద్యార్థి గృహ గ్రౌండ్ ఫ్లోర్ లో కొత్తగా నిర్మించిన 14 వాష్ రూమ్స్, అధునాతన హెయిర్ కటింగ్ సెలూన్, వాషింగ్ .మిషన్స్ ఏరియాలను శనివారం ముఖ్య అతిథిగా హాజరైన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి. మాట్లాడుతూ అనాధ విద్యార్థులకు భోజన, వసతి, ప్రైవేట్ పాఠశాలలలో ,కళాశాలల్లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలు ఇప్పించి, అధునాతన లైబ్రరి, కంప్యూటర్ ల్యాబ్, ఆధునిక వైద్య సేవలు మరియు అన్ని విద్యా సౌకర్యాలు కల్పించి వారికి బంగారు భవిష్యత్తును కల్పిస్తున్న అనాధ విద్యార్థి గృహం ఒక దేవాలయం అని శాసనసభ్యులు సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఎలాంటి



ఉద్యోగులను పెట్టుకోకుండా, ఎవరికి జీతాలు లేకుండా హాస్టల్ లో అన్ని భాద్యతలను ముఖ్యంగా ఆర్థికపరమైన పరిపాలన భాద్యతలు విద్యార్థులకే అప్పచెప్పి, వినూత్నమైన పద్ధతిలో పరిపాలన చేస్తున్న గృహ కమిటీని అభినందించారు. అనంతరం గృహ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో అనాధ గృహ అధ్యక్షులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం...

## జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి:**

శనివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ చౌరస్తా మరియు ఎన్జీవోస్ కాలనీలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి పార్టీ డివిజన్ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్ధన్ రావు పార్టీ జెండాను ఎగురవేసి కార్యకర్తల ందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం వైదేహి నగర్ లోని పార్కులో టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించి రానున్న ఎన్నికల సందర్భంగా పార్టీ బలోపేతానికి, ఎన్నికల ప్రచారానికి ఏ విధంగా కార్యచరణ చేయాలని చర్చించడం జరిగింది.

# కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం, నిదానపల్లి గ్రామానికి చెందిన గంగాపురం మల్లేష్ డ్రైవర్ గా హైదరాబాదులో జీవనం కొనసాగిస్తున్నాడు. ఫిబ్రవరి 12 తేదీ, 2023 నాడు వృత్తిలో భాగంగా కార్ డ్రైవింగ్ వెళ్లగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి లెఫ్ట్ హ్యాండ్ లెఫ్ట్ లెగ్ పడిపోయాయి. దాదాపు ఐసీయూ లో 30 రోజులు ఉన్నారు. నాలుగు నెలలు బెడ్ మీద ఉన్నారు , వారి ఇద్దరు పిల్లల చదువుల ఖర్చులు, వారి మెడికల్ ఖర్చులు రోజువారీ కూలి చేస్తూ వారి సతీమణి గంగాపురం రాధ ఇంటిని పోషిస్తున్నది, వారి విషయం తెలుసుకున్న కన్న ప్రతినిధులు, వెంటనే విషయాన్ని , అమెరికా లో ఉన్న కన్నసంస్థ బోర్డుమెంబర్స్ కి తెలియజేయగా, వెంటనే ?20000/- ఇరవై వేల రుపాయలు హాస్పిటల్ ఖర్చులకు, వారి పిల్లల చదువులకు పంపించడం జరిగినది.కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా పంపించిన రూ.20వేల ఆర్థికసాయాన్నికన్న స్థానిక వాలంటీర్లు అంతటి స్వామి, నాతి కాటమయ్య, నాతి స్వామి, నాతి పాండు, మల్లమ్ మహేష్, నాతి రామకృష్ణ, చంద్రశేఖర్ , రాఘువేంద్ర అందజేశారు. వారూ మాట్లాడుతూ కన్న చేస్తున్న సేవలను అభినందిస్తూ, గంగాపురం మల్లేష్ కుటుంబానికి పరామర్శిస్తూ, ఆ భగవంతుడు వారి కుటుంబానికి శక్తిని ప్రసాదించాలని కోరుకున్నారు.

# ఎండ తీవ్రతపై ప్రజల్లో అవగాహన కలిగించాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తీవ్రమైన ఎండ వల్ల ఎదురయ్యే వడదెబ్బ ఇతర ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్త పట్నాయక్ పేర్కొన్నారు ఈరోజు వడదెబ్బ లక్షణాలను తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించారు ఏఎన్ఎం లు,ఆశలు తను పరిధిలో అవగాహన కార్యక్రమాలు కల్పించాలని పేర్కొన్నారు ప్రజలు ఎండ తీవ్రతకు అనుగుణంగా తమ యొక్క పనివేళలో మార్చుకోవాలని వీలైనంత వరకు మధ్యాహ్నం పూట విశ్రాంతి తీసుకోవాలని తన వెంట త్రాగునీరు తీసుకొని వెళ్లాలని చెప్పారు ముఖ్యంగా వృద్ధులు చిన్న పిల్లలు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాధిక ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా డీఎంహెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు డి ఐ ఓ డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్, డెమో వి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఘనంగా రంజాన్ వేడుకలు







**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం రంజాన్ సంబురాలను ఘనంగా నిర్వహించారు.పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని పాఠశాల చిన్నారులు మతసామరస్యాన్ని చాటుతూ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు పవిత్ర ఖురాన్ చదువుతూ నమాజులో పాల్గొన్నారు.నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. సేమ్యాలు ఒకరికొకరు పంచుకుంటూ తమ ఆత్మీయతను తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ పవిత్ర రంజాన్ దీక్షా దక్షిత కు ప్రతీకగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. రోజంతా కఠిన ఉపవాస దీక్షలో పాల్గొనడం ద్వారా శారీరక మానసిక ఆధ్యాత్మికత వెల్లివిరిస్తున్నది అన్నారు.అందరూ కలిసిమెలిసి ఐక్యతను చాటుతూ మతసామరస్యాన్ని తెలియజేస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కోదాడలో రైతు భరోసా నిరసన దీక్ష

## రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి

## కోదాడ లో జరిగిన బీఆర్ఎస్ రైతు దీక్షలో పాల్గొన్న కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ అక్షిత ప్రతినిధి**

సాగునీరందక పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.25 వేల పరిహారం వెంటనే అందించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి పంటలకు క్వింటకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని కోదాడ మాజీ శాసనసభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కోదాడ నియోజకవర్గ స్థాయి రైతు భరోసా నిరసన దీక్షను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.... దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని సేకరించిన రాష్ట్రం గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ దేనని అలాంటిది ఇప్పుడు రైతాంగం నీళ్లు లేక నష్టపోతున్నారు అని ప్రభుత్వం పై మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు చేస్తున్న మనీ తెలిపారు.రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి.2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు మక్కలకు 500 బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదు ఎద్దేవా చేశారు.కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండడు లేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ వచ్చింది, కరువొచ్చిందని ఆయన అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్పాలి.రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది.రైతులు ధైర్యంగా ఉండాలి. ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు. మీకు అండగా మేముంటాం అని ఆయన అన్నారు.వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారు. వారి కుటుంబాలను ఏ మంత్రీ పరామర్శించడం లేదని ఆయన విమర్శించారు.ఎండిన పంటపొలాలను చూడడానికి రావడం లేదని ఆయన తెలిపారు.కరెంటు లేదు, నీళ్లు లేవు.రాబోయే ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ ఎంపీలను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థాయిల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

